వైఎస్సార్‌కు ఘన నివాళి

విశాలాంధ్ర-వేంపల్లె: వైఎస్సార్ జిల్లాలో మూడు రోజులు పర్యటనలో భాగంగా విచ్చేసిన ముఖ్యమంత్రి జగన్ రెండోరోజు ఆదివారం ఉదయం 9.10గంటల ప్రాంతంలో దివంగతనేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్సా ర్ సమాధి వద్ద ముఖ్యమంత్రి జగన్ ఘన నివాళులు అర్పించారు. వైఎస్సార్‌కు నివాళులు అర్పించిన వారిలో సీఎం జగన్‌తో పాటు జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, కలెక్టరు విజయకుమార్, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్ నాథరెడ్డి, ఎమ్మెల్యే కొరమట్ల శ్రీనివాసులు, కడప మేయర్ సురేష్,ఎస్పీ సిద్దార్థ కౌశల్, ఏపీ స్టేట్ కౌన్సిల్ హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ హేమచంద్రారెడ్డి, పరిశ్రమలశాఖ ముఖ్య సలహాదారు రాజోలి వీరారెడ్డి తదితరుల ఉన్నారు. అనంతరం ఆయన వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆ తర్వాత ఇడుపులపాయలో ఏర్పాటు చేసిన పులివెందుల మండల ప్రజాప్రతినిధులతో సమావేశమై వివిధ అభివృద్ధి అంశాలపై చర్చించారు.



విశాలాంధ్ర

వైయస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

సోమవారం 25, డిసెంబర్ 2023 | 8 పేజీలు

రాజంపేట, రైల్వేకోడూరు...

జనసేనకేనా?

- అయోమయంలో ఆ రెండు నియోజకవర్గాల తెలుగుతమ్ముళ్లు
- ఉమ్మడి కార్యచరణతో ముందుకు వెళుతున్న టీడీపీ, జనసేన నేతలు
- కాపు ఓట్లు ఎక్కువగా ఉండడంతో జనసేన పార్టీ ఆ వైపుగా దృష్టి సారించిదా..
- ఎవరికి వారు అభ్యర్థి నేనేనంటూ జోరుగా సేవా కార్యక్రమాలు

విశాలాంధ్ర -రాజంపేట: సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అన్నమయ్య జిల్లాలోని రాజంపేట, రైల్వే కోడూరు నియోజకవర్గాలు జనసేనకు దక్కుతాయా లేక రైల్వే కోడూరు నియోజకవర్గం దక్కుతుందా అన్న చర్చ ఇరుపార్టీల నుంచి జోరుగా వినిపిస్తోంది.ఆ రెండు నియోజకవర్గాల్లో కాపు ఓట్లు అధికంగా ఉండటంతో జనసేన పార్టీ ఆ వైపు దృష్టి సారించింది. రెండు నియోజకవర్గాలో ఎదోక నియోజకవర్గమైన జనసేనకు దక్కే అవకాశాలు స్పష్టంగా కన్పిస్తున్నాయి. మొత్తం మీద రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై జనసేన టీడీపీలు పోరుబాట సాగిస్తున్నాయి. రానున్న 2024 ఎన్నికల్లో రాజంపేట రైల్వే కోడూరు, అసెంబ్లీ నియోజక వర్గాలు జనసేనకు దక్కే అవకాశాలు ఉన్నట్లు పార్టీ వర్గాల ద్వారా సమాచారం. రాజంపేట నియోజక వర్గం జనసేనకు దక్కకపోతే రైల్వే కోడూరు నియోజక వర్గంలో మాత్రం జనసేనకు పూర్తి స్థాయిలో దక్కె అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా జనసేన రాష్ట్ర పార్టీ జిల్లాలోని రాజంపేట, రైల్వే కోడూరు నియోజకవర్గాలను కేటాయించమని తెలుగుదేశం పార్టీపై ఒత్తిడి తెచ్చే అవకాశాలు ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాకు రెండు అసెంబ్లీ స్థానాలు రాష్ట్ర జనసేన పార్టీ కోరితే మాత్రం ఆరెండు నియోజక వర్గాలు జనసేన అభ్యర్థులు పోటీ చేసేందుకు సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా రాజంపేట రైల్వే కోడూరు, నియోజక వర్గాల్లో కాపు ఓట్లు అధికంగా ఉన్నాయి. దీంతో కాపు ఓట్లుతో పాటు తెలుగుదేశం పార్టీకి చెందిన ఓట్లు కూడా కలిస్తే జనసేన అభ్యర్థులు గెలిచే అవకాశాలు ఉంటాయన్న లెక్కల్లో రాష్ట్ర జనసేన పార్టీ ఉన్నట్లు పార్టీ వర్గాల ద్వారా విశ్వసనీయ సమాచారం. ఇదిలా ఉండగా ప్రస్తుత వైకాపా తరుపున ఉన్న కొంత మంది ప్రజాప్రతినిధులు టిక్కెట్లు ఆశించి భంగపడేవారు సైతం జనసేన గుటికి చేరే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈనేపథ్యంలో వారిని అక్కున చేర్చుకుని టిక్కెట్లు ఇచ్చే అవకాశాలు కూడా జనసేనకు ఉన్నట్లు తెలుస్తోంది. రాజకీయంగా, ఆర్థికంగా, జనసమీకరణ ఉన్న నేతలను తమ వైపు తిప్పుకునే ప్రయత్నంలో జనసేన ఉన్నట్లు సమాచారం. ప్రధానంగా రాజంపేట నియోజకవర్గం కంటే రైల్వే కోడూరు నియోజకవర్గం పైనే జనసేన నేతలు మక్కువ చూపుతున్నట్లు సమాచారం. అన్నమయ్య జిల్లా రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి రాజంపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని పురోభి వృద్ధి చేసే పనిలో నిమగు మయ్యారు. నియోజక వర్గంలోని అన్ని గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడు తున్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేయడానికి అన్ని ప్రణాళికలను సిద్ధం చేసుకుంటున్నారు. నిత్యం కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉంటూ తనదైన శైలిలో ముందుకు సాగుతున్నారు. ఈనేపథ్యంలోనే జనసేన నేతలు కూడా రాజంపేట నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించినప్ప టికి అధిష్టాన వర్గం తెలుగు దేశం పార్టీకే టికెట్ కేటాయిస్తుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈనేపథ్యంలో రైల్వేకోడూరు నియోజకవర్గం జనసేనకు కలిసివచ్చే అంశంగా చెప్పడంలో సందేహం లేదు. ఈపాటికే జనసేన టిడిపి నేతలు సమావేశాలు ఏర్పాటు చేసుకొని రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వంపై సమరభేరి మోగించి విజయం సాధించాలన్న లక్ష్యంతో నేతలు ముందుకు సాగుతున్నరని చెప్పవచ్చు. మొత్తం మీద ఈ రెండు నియోజకవర్గాల్లో జనసేనకు రాజం పేట, రైల్వే కోడూరు దక్కుతుందా అన్న చర్చ ఆ రెండు పార్టీల నుండి వినిపిస్తోంది. ఏది ఏమైనాప్పటికీ అధినేత అభ్యర్థులను ఎంపిక చేసేంతవరకు వేచి చూడాల్సిందే.

సీఎం జగన్‌కు ఓటమి భయం పట్టుకుంది: టీడీపీ



విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : సీఎం జగన్‌కు ఓటమి భయం పట్టుకుందని నిన్న సిఎం కడప జిల్లా పర్యటన వచ్చి కడప నగర ప్రజలకు నరకయాతన చూపించారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలీసుల వలయం లో సిఎం జగన్ పర్యటన జరిగిందన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చలేని సిఎం జగన్, ప్రతి ఏటా క్రిస్మస్ కు వచ్చి శంకు స్థాపనలు చేస్తారని ఇప్పటివరకు శంకుస్థాపన లు చేసిన వాటిలో 10 శాతం పనులు కూడా పూర్తి కాలేదన్నారు. నీటి ప్రాజెక్టు లు పూర్తి చేయలేద న్నారు. కృష్ణ నది కరువు భారిన పడింది. సిఎం సొంత జిల్లాను కరువు జిల్లా గా ప్రకటించలేదు రైతుల పక్షపాత ప్రభుత్వం అని చెప్పుకున్న జగన్. ఇటీవల తుఫాను వల్ల రైతులు తీవ్రంగా నష్ట పోయారు. కడప ఉక్కు పరిశ్రమ ఊసే లేదు, ఉక్కు పరిశ్రమ కు 3 సార్లు భూమి పూజ. టిడ్కో ఇల్లు లబ్ధిదారులకు ఇవ్వలేని దద్దమ్మ ప్రభుత్వం. కడప జిల్లా ప్రజలను పచ్చి మోసం చేసిన జగన్. కొండపురం లో ముంపు వాసులకు పరిహారం ఇవ్వని జగన్. రోడ్ల పరిస్థితి చుస్తే అద్వాన్నాం. కడప లో డ్రైనజీ వ్యవస్థ అల్లకొల్లోలంగా ఉంది. బస్టాండ్ లో బస్సులు రాకుండా చేసిన వైసిపీ నాయకులు. అంగన్వాడీ ల సమస్యలు పరిష్కారం చేయలేని దద్దమ్మ ప్రభుత్వం. జగన్ ప్రజలను మభ్య పెట్టడం మోసం చేయడం

-2లో

అంగన్‌వాడీలపై ప్రభుత్వ దాడులు తగదు

- డిమాండ్లు పరిష్కరించేంత వరకు ఉద్యమం ఆగదు
- అంబేద్కర్ విగ్రహం వద్ద కాగడాల ప్రదర్శన

విశాలాంధ్ర- రాయచోటి: అంగన్వాడి వర్కర్లకు న్యాయ మైన డిమాండ్లు పరిష్కరించా లని రాష్ట్రవ్యాప్తంగా నిర్వదిక సమ్మెలో భాగంగా అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణ కేంద్రంలో ఉండేటు వంటి అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివా రం కాగడాల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు బుక్కే విశ్వనాథ నాయక్ అంగన్వాడి వర్కర్స్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ నాగేశ్వరి లు మాట్లాడుతూ.. పాదయాత్ర సమయంలో ప్రతిపక్షంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీలకు మద్దతు ఇచ్చి అధికారంలో రాగానే దాడులు చేయడం జగన్మోహన్ రెడ్డికి తగదని,సమాన పనికి సమాన వేతనం అడిగితే దశాబ్దాల కాలంగా

-3లో

ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా:రితీష్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర- బద్వేలు : మూడు నెలల్లో వైఎస్ఆర్సిపి పాలన పోయి తెలుగుదేశం పార్టీ పాలన వస్తుందని ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని బద్వేల్ మాజీ శాసనసభ్యులు కొండ్రెడ్డి విజయమ్మ వారి తనయుడు యువ నాయకుడు రితీష్ కుమార్ రెడ్డి లు పేర్కొన్నారు. పల్లె పల్లె పాదయాత్ర లో భాగంగా ఈరోజు 18 రోజు బద్వేల్ మండలం గొడుగునూరు పుట్టాయపల్లి క్యాంపు నుండి బయలుదేరి బైనపల్లి, విద్యానగర్, చేరుకోగా ప్రజలు మహిళలు హారతులు పట్టి, స్వాగతం పలికారు. అనంతరం రితీష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మరో వంద రోజుల్లో జరగను ఎన్నికల్లో ప్రజలు తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో బొజ్జ రోశన్న గెలిపించాలని. అలాగే పార్టీ అధికారం లోకి రాగానే ప్రతి కార్యకర్తకు అండగా నిలిచిన అందరికీ అందుబాటులో ఉండివారి అవసరాలు తీర్చేందుకు తమ వంతు కృషి చేస్తానన్నారు. పల్లె పల్లెకు పాదయాత్ర లో భాగంగా బద్వేల్ నియోజకవర్గం లోని అన్ని మండలాలు తిరిగానని ఏ గ్రామంలో చూసినా మంచి ప్రజాదరణ లభిస్తుందని త్వరలో జరగబోయే ఎన్నికల్లో నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేసి నారా చంద్రబాబు నాయుడుకు బద్వేల్ ఎమ్మెల్యే కానుకగా ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ , మండల పార్టీ అధ్యక్షులు రవికుమార్ రెడ్డి, వెంగల్ రెడ్డి, వేమలూరు, మంచురి. సూర్యనారాయణ రెడ్డి, జొన్నవరం,అరవ,శ్రీనివాసులు రెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు ప్రతాపరెడ్డి,మిత్తికాయల రమణ, మిత్తి కాయల సునీత , పి.మల్లికార్జున్ రెడ్డి,ఝాన్సీ, లక్ష్మీదేవి, సుధాకర్ రెడ్డి, సాంబ శివారెడ్డి, సుదర్శన్ రెడ్డి, కడ్డీలు రమణారెడ్డి, జహంగీర్ భాష, నాగ భూషణం, బిగ్ బాస్, కొంకులరాంబాబు, నర సింహనాయుడు, కెవి సుబ్బారెడ్డి, నిమ్మకాయల గోపాల్ రెడ్డి, నందగోపాల్ రెడ్డి, బోవిల్ల.అమర్నాథ్ రెడ్డితదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర- కడప కలెక్టరేట్ : కడప నగరం లోని నబీకోట్‌లో ఆదివారం గుల్ ఖాన్ వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యం లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో సుమారు 120 మంది ప్రజలు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. డాక్టర్ సయ్యద్ సర్ఫరాజ్, డాక్టర్ మెహతాబ్ బేగం, డాక్టర్ ఫౌజియా బేగం, డాక్టర్ మహమ్మద్ సైఫుల్ల, డాక్టర్ అజాజ్ అహ్మద్ బృందం ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. స్త్రీలకు మహిళా డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించగా, పురుషులకు ప్రత్యేకంగా వైద్య పరీక్షలు చేశారు. స్త్రీ సంబంధిత వ్యాధు లైన గర్భాశయం, ఆర్థోపెడిక్ సాధారణ జబ్బులు ఇతర రోగాలకు సంబంధించిన పరీక్షలను డాక్టర్ల బృందం నిర్వహించింది. అనంతరం వైద్య పరీక్షలు చేయించుకున్న ప్రజలకు ఉచితంగా మందులను కూడా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గుల్‌ఖాన్ కమిటీ బృందానికి ధన్యవాదాలు తెలుపు తెలిపారు. ఇదేవిధంగా ఉచిత వైద్య పరీక్షలతో పాటుగా, ఇతర స్వచ్ఛంద సహాయ కార్యక్రమాలను ప్రజల్లో కి విరివిగా తీసుకువెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుల్ ఖాన్ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ ఎజాజ్ అహ్మద్ , ఉపాధ్యక్షుడు కరిముల్లా ఖాన్, కార్యదర్శి ఎస్.ఏ. అలీమ్ అసద్ , కోశాధికారి జిలాన్, సంయుక్త కార్యదర్శి అన్వర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

12వ పీఆర్సీని వెంటనే ప్రకటించాలి: ఎస్టీయూ

విశాలాంధ్ర- వేంపల్లె: ప్రభుత్వం 12వ పీఆర్సీతో పాటు ఐఆర్‌ను వెంటనే చెల్లించాలని ఎస్టీయూ వేంపల్లె మండల శాఖ అధ్యక్షుడు లక్ష్మీనరసింహ డిమాండ్ చేశారు. వేంపల్లె లో ఎస్టీయూ ప్రాంతీయ కార్యాలయంలో ఆయన ఆదివారం ఎస్టీ యూ నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం 12వ వేతన సవరణ కమిషనర్‌ను నియమించి ఐదు నెలలు కావస్తున్నా ఇంత వరకు మధ్యంతర భృతి ప్రకటించకపోవడం వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులు ఆందోళనకు గురవుతున్నారన్నారు. అలాగే కమిషనరు నియమించి ఐదు నెలలు కావస్తున్నా ఇప్పటి వరకు పీఆర్సీ కమిషనర్ మన్మోహన్‌సింగ్ సహాయక ఉద్యోగును ప్రభుత్వ అపాయింట్‌మెంటు చేయకపోవడం, అలాగే మూడు నెలల్లో ఎన్నికలు సమీపిస్తున్నప్పటికీ ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయుల పక్షాన ఆరికి మంచి జరిగేలా ప్రభుత్వం ఐఆర్‌ను ప్రకటించాల్సిన అవసరం ఉందన్నారు. 11వ పీఆర్సీ ఉద్యోగులకు ఓ పీడకలలా ఉందని, కనీసం 12వ పీఆర్సీలోనైనా ఉద్యోగ, ఉపాధ్యా యులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.సమావేశంలో ఎస్టీ యూ సీనియర్ నాయకులు నరసింహారెడ్డి, రంగారెడ్డి, సంగమేశ్వ రరెడ్డి, శివారెడ్డి, రీజియన్ కన్వీనర్ ధర్మారెడ్డి, చక్రాయపేట మండలశాఖ అధ్యక్షుడు జనార్ధన్‌రెడ్డి, వేంపల్లె ప్రధాన కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, ఆర్థిక కార్యదర్శి మహబూబ్‌బాషా పాల్గొన్నారు.

అంగన్వాడీలకు జనసైనికుల మద్దతు

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ ఆధ్వర్యంలో పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన చేస్తున్న అంగన్వాడి టీచర్లకు మద్దతుగా జనసేన నాయకులు జిలాన్ బాషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వా డి వర్కర్ల డిమాండ్లు న్యాయమైనవని, క్రిస్మస్ బహుమతిగా వారి డిమాండ్లను రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి తీర్చాలని అభ్యర్థించారు. వారి వినతులను ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చే విధంగా జనసేన అధినేత పవన్‌కళ్యాన్ దృష్టికి తీసుకుపోతానని అన్నారు. అంగన్వాడీలకు ఉద్యోగభద్రత కల్పించాలని, సుప్రింకోర్టు తీర్పు ప్రకారం వారికి నెలకు రూ.26వేలు అందించి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు ప్రసాద్‌రామాజి, లక్ష్మన్‌సింగ్, హుస్సేన్, నాగరాజు, మధు, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

నిక్కా వేడుకలలో నేతల సందడి

విశాలాంధ్ర- ఎర్రగుంట్ల : స్థానిక ప్రొద్దుటూ రు రోడ్డులోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాలులో ఆదివారం జరిగిన నిక్కా వేడుకలో పలువురు తెలుగుదేశం పార్టీకి చెందిన నేతలు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలి పారు. స్థానిక ముద్దనూరు రోడ్డులో నివాసం ఉంటు న్న టీడీపీ ముస్లిం మైనార్టీ నేత లాలాల ఇమామ్ సాహెబ్ మనుమరాలు, మహబూబ్‌బాషా కుమార్తె నిక్కా కార్యక్రమం ఇక్కడ వైభవంగా జరిగింది. కార్య క్రమానికి జమ్ములమడుగు, కమలా పురం అసెంబ్లీ నియోజకవర్గాల తెలుగుదేశం పార్టీ బాధ్యులు చదిపి రాళ్ల భూపేష్‌రెడ్డి, పుత్తా నరసింహా రెడ్డితో పాటు ఆలంఖాన్‌పల్లె లక్ష్మీరెడ్డి, ప్రొద్దు టూరు మున్సిపల్ మాజీ చైర్మ న్ వివిఎస్ ముక్తి యార్, జిల్లా వక్ఫ్‌బోర్డు మాజీ చైర్మన్ ముర్తుజా హుసే న్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, టీడీపీ మండల పర్యవేక్షకు లు చదిపి రాళ్ళ జయరామిరెడ్డి, గంగవరం శేఖర్‌రెడ్డి తదితరు లు హాజర య్యారు. వారితో పాటు రాజకీయ పార్టీ ల కతీతంగా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. నిక్కా కార్యక్ర మానికి హాజరైన వారిని సాదరంగా ఆహ్వానించిన ఇమామ్ సాహెబ్ ఆహుతులకు విందు భోజనం ఏర్పాటు చేశారు. చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి కొద్దిసేపు అక్కడే గడిపి మాట్లాడడం కనిపించింది. ఇటీవల రైతులు సాగు చేసిన పంటల స్థితిగతులపై ఆయన ఆరా తీశారు. కొద్దిపాటి వర్షమైనా కురవక పోతే శనగ పంట పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఉందని పలువురు రైతులు భూపేష్ దృష్టికి తీసుకువచ్చారు. అలాగే పలువురు పార్టీ శ్రేణులతో కూడా భూపేష్ చర్చించారు.

జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీలు విజయవంతం

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: బాషా అథ్లెటిక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆది వారం పట్టణంలోని అనిబి సెంట్ మున్సిపల్ హైస్కూల్ క్రీడా మైదానంలో 14, 16సంవత్సరాలలోపు బాల బాలికలకు రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో జిల్లా నలుమూలల నుంచి 300మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఇందులో 14సంవత్స రాల బాలబాలికలకు 60మీటర్లు, 600మీటర్లు హైజంప్, బ్రాడ్‌జంప్, కిడ్స్ జావెలిన్, 16సంవత్స రాల బాల బాలికలకు 60మీ, 600మీటర్లు లాంగ్‌జంప్, హైజంప్, షార్ట్‌పుట్ క్రీడా అంశాలు నిర్వహించారు. ఇందులో గెలుపొందిన వారందరికి కరపత్రాలు అందచేశారు. ఈ క్రీడలలో అత్యున్నత ప్రతిభను కనబరిచి జిల్లా జట్టుకు ఎంపికైన వారు ఎం.శ్రీలతరెడ్డి(జడ్పీ హైస్కూల్ గర్ల్స్, కడప), వి.వీర భవ్యసారెడ్డి(జీవనజ్యోతి హైస్కూల్, ప్రొద్దుటూరు), ఎన్.శశికళ(జడ్పీ హైస్కూ ల్, తాళ్లమాపురం), టి.కౌశిక నారాయణ (బద్వేల్), టి.శ్రీనివాస్ (వైఎస్సా ర్ స్పోర్ట్స్ స్కూల్, కడప), బి.తేజేశ్వర్ రెడ్డి(వేదాస్ హైస్కూల్, కడప), ఎన్.గురుదేవా (రమణమహర్షి హైస్కూల్, ప్రొద్దుటూరు), బి.సాయి (కడప), వీరిని కడప జిల్లా తరపున 24-02-2024వ తేదీ గుజరాత్‌లో జరగబోవు నేషనల్ ఇంటర్ డిస్ట్రిక్ట్ జూనియర్ అథ్లెటిక్స్ మీట్(నిజాం)లో పాల్గొంటారని అన్నారు. ఈ క్రీడల నిర్వహణలో వ్యాయామ సంచాలకులు పి.వెంకట సుబ్బయ్య, లక్ష్మి, అంకా రావు, శ్రీనివాసులు, ఓబయ్య, ప్రణవి, నాగేశ్వర రావు, రామాంజి, అనిల్, ఖాదర్‌రెడ్డి, సీనియర్ క్రీడాకారులు రఫి, రబ్బాని సహకరించా రని వారికి నిర్వాహకులు వై.అహ్మద్‌బాషా, జిల్లా అథ్లెటిక్ సంఘం అధ్యక్షులు బసిరెడ్డి వీరకళ్యాన్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

ప్రైవేట్ స్కూల్‌లపై సవితి తల్లి ప్రేమ వద్దు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్రంలో ని ప్రైవేట్ పాఠశాలలపై సవతి తల్లి ప్రేమ చూపవద్దంటూ ఆంధ్ర ప్రదేశ్ ప్రైవేట్ పాఠశాలల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ లెక్కల జోగి రామిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం కడప నగరంలోని శుభం ఫంక్షన్ హాల్ లో రాష్ట్రస్థాయి ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య వ్యవస్థ పై కొన్నివేల కోట్లు ఖర్చు పెడుతున్నప్పటికీ విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రుల మాత్రం ప్రైవేట్ పాఠశాలలపైనే మొగ్గు చూపుతున్నారని తెలిపారు రాష్ట్రంలో ప్రైవేట్ పాఠశాలల కు ఒక రూపాయి కూడా ఆర్థిక సహాయం చేయకపోగా ప్రైవేట్ పాఠశాలలపై అనేక రకాలైన జీవోలను సృష్టిస్తూ ప్రైవేట్ యాజమాన్యా లను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కృష్ణాజిల్లా ప్రైవేటు పాఠశాలల అధ్యక్షులు గొల్లపూడి మోహన్ రావు ప్రైవేటు విద్యాసంస్థల లీగల్ అడ్వైజర్ మతుకుమిల్లి విజయ్ లు హాజరై మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు వచ్చే సమస్యలను పరిష్కరిస్తూ రక్షణ కవచం లాగా ఉంటామని తెలిపారు ఎవరికైనా సమాచార హక్కు చట్టం కింద ఎవరైనా అడిగితే సమాచారం ఇవ్వవలసిన అవసరం లేదని తెలిపారు అంతేకాకుం డా ఒకవేళ డీఈవో ఆఫీస్ లో సంప్రదించి అడిగినట్లయితే మనలను సంప్రదించకుండా అధికారులు కూడా ఇవ్వకూడదని చట్టంలో ఉందని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కావాలంటే రాష్ట్ర స్థాయిలో ఒక బలమైన అసోసియేషన్ ఉంటే తప్ప సమస్యలు పరిష్కారం కావని తెలిపారు. ప్రస్తుతం ఉన్న రాష్ట్రస్థాయి అసోసియేషన్లు అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తున్నాయని తెలిపారు ప్రస్తుతం రాష్ట్రంలో కొత్త అసోసియేషన్ ఏర్పాటు చేయాలని సభ్యుల యొక్క అభిప్రాయం మేరకు ఈ సమావేశంలో రాష్ట్ర స్థాయి అసోసియేషన్ అస్సా డెమొక్రటిక్ అనే పేరును సభ్యుల ఆమోదం మేరకు ఖరారు చేసినట్లు తెలిపారు అనంతరం విధానాలు తెలియజేసి సభ్యుల ఆమోదంతో ఆమోదించా మన్నారు అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నా రు. ఈ కార్యక్రమంలో కృష్ణ గౌరవ అధ్యక్షులు ఎం వివేకానంద రెడ్డి ట్రెజరర్ పీఎస్ రామాంజనేయరెడ్డి రాష్ట్ర నలుమూలల నుంచి ప్రైవేట్ పాఠశాల కరస్పాండెంట్లు, డిగ్రీ కళాశాల కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

కుంట వీరాంజనేయ స్వామిని దర్శించుకున్న ప్రవీణ్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-కమలాపురం : మండల పరిధిలోని కోకటం గ్రామ సమీపంలో గల కుంట వీరాంజ నేయ స్వామిని దర్శించుకున్న ప్రొద్దుటూరు తెలుగుదేశం ఇంచార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆదివారం ఆలయంలో ప్రత్యేక పూజలు కార్యక్రమాలు నిర్వహించారు.

అంబటి వారి వివాహ రిసెప్షన్‌లో సాయినాథ్ శర్మ దంపతులు

విశాలాంధ్ర- కమలాపురం : నగరానికి చెందిన ఆర్యవైశ్య యువజన సంఘం ప్రెసిడెంట్ అంబటి సురేష్ బాబు ఆహ్వానం మేరకు తెలుగుదేశం రాష్ట్ర మాజీ కార్యదర్శి కాశిభట్ల సాయినాథ్ శర్మ ఆయన సతీమణితో తిప్పలూరు వద్ద ఎకెఆర్ కళ్యాణమండపంలో ఘనంగ నిర్వహించారు. ఈ వివాహ రిసెప్షన్ కుమార్తె సుప్రియ వెంకట సాయి రిసెప్షన్ ఈ వివాహ రిసెప్షన్ కు హాజరైన టిడిపి మాజీ రాష్ట్ర కార్యదర్శి కాశిభట్ల సాయినాథ శర్మ వారి ధర్మ పత్ని కాశిభట్ల ప్రశాంతి నూతన వధువరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

గ్రంథాలయంలో పేపర్ బొమ్మల తయారీపై శిక్షణ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : పోరు మామిళ్లలోని గ్రంథాలయానికి ఆదివారం హాజరైన విద్యార్థులకు కొండా ప్రసాద్ రెడ్డి పేపర్‌తో బొమ్మల తయారీపై శిక్షణ ఇచ్చారు. సెలవు రోజులలో విద్యార్థులను గ్రంథాలయా నికి రప్పించేందుకు లైబ్రేరియన్ ఆఫిది, ఉపాధ్యాయులు దాదాపీర్, ఖాసీం వల్లి గత కొన్ని నెలలుగా కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం గ్రంథాలయానికి హాజరైన విద్యార్థులకు పేపర్ తో వివిధ రకాల బొమ్మలు తయారు చేయడంపై సీనియర్ సిటిజెన్ కొండా ప్రసాద్ రెడ్డి శిక్షణలో విద్యార్థులు వివిధ రకాల పేపర్ బొమ్మలు తయారు చేశారు. ఈ కార్యక్ర మంలో విద్యార్థులు పాల్గొని తమకు నచ్చిన బొమ్మలు తయారు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు బాలయ్య, షరీఫ్, ఖదీర్, అయిమాన్, యస్విత తదితరులు పాల్గొన్నారు.

.. ఓటమి భయం పట్టుకుంది

(మొదటి పేజీ తరువాయి) తప్పు చేసిందేమి లేదు.అన్నీ రకాలుగా ప్రజలను వంచించిన జగన్. ప్రజలను దగ్గరకు రానివ్వని జగన్. కడప లో ఉన్న 10 మంది ఎమ్మెల్యే లు, ఇద్దరు ఎంపీ లను సూటిగా అడుగుతున్నా వైసీపీ ప్రభుత్వం లో ఒక్క అభివృద్ధి పని కూడా జరగలేదు. తక్షణమే కడప జిల్లా వైసీపీ ఎమ్మెల్యే లు, ఎంపీలు రాజీనామా చేయాలి. వచ్చే ఎన్నికల్లో కడప జిల్లా ప్రజలు జగన్‌కు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

విశాలాంధ్ర-రామాపురం : కర్నూలు - చిత్తూరు 40వ జాతీయ రహదారిలోని రామపురం మండలం గువ్వల చెరువు బస్టాండ్ సమీపంలో ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో పందల వ్యాను స్కూటర్ ను ఢీకొని ప్రసాదు. గణేష్ లకు తీవ్ర గాయాల య్యాయి. బంధువుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. రామాపురం మండలం గోపగుడిపల్లి గ్రామం. గొల్లపల్లి కు చెందిన ప్రసాద్. గణేశులు. గువ్వలచెరువు నుంచి టీవీ ఎస్ ఏపీ 04 39. బిటి 8313 నెంబర్ గల స్కూటర్లో ఇంటికి వెళ్లేం దుకు మలుపు తిరుగుతూ ఉండగా పొద్దుటూరు వైపు నుంచి బెంగ ళూరు వైపు వెళ్తున్న ఏపీ 39 యుఎల్ 5931 నెంబర్ గల పందుల వ్యాను స్కూటర్ ను ఢీకొంది. ఈ సంఘటనలో ప్రసాద్. గణేష్ లకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని స్థానికుల సహాయ ముతో చికిత్స నిమిత్తం కడప రిమ్స్ కు తరలించారు.

క్రిస్మస్ సందర్భంగా చీరలు పంపిణి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మున్సిపల్ పరిధిలోని స్థానిక 1వ వార్డ్ ఎస్సీ కాలనీలో వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పోరెడ్డి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి చేతులమీదుగా చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ లోక రక్షకుడు అపర కరుణామయుడు ఏసుప్రభువు అని, క్రిస్మస్ సందర్భంగా ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవనం గడపాలని అన్నారు. పోరెడ్డి నరసింహారెడ్డి మాట్లాడుతూ పోరెడ్డి సుజాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒకటవ వార్డులో ఈ సంవత్సరం క్రిస్మస్ కానుకగా చీరలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అలాగే రంజాన్ సందర్భంగా ముస్లిం మహిళలకు, సంక్రాంతి పండుగ పర్వదినాన హిందువులకు కానుకలు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ పోలీస్ కంప్లైంట్ అథారిటీ మెంబర్ కాకర్ల నాగ శేషారెడ్డి, మాజీ కౌన్సిలర్ సారి సుభాష్ రెడ్డి, గోన ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్లు షేక్ కమల్ భాష, కో ఆప్షన్ సభ్యులు మల్లికార్జున యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీస్తు జననం.. విశ్వాసానికి పర్వదినం: చమర్తి

విశాలాంధ్ర -రాజంపేట: క్రీస్తు జననం విశ్వాసానికి పర్వదినం అని అన్నమయ్య జిల్లా రాజంపేట పార్ల మెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మో హన్ రాజు అన్నారు. సోమవారం క్రిస్మస్ పర్వదినం సంద ర్భంగా క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోని క్రైస్తవులం తా అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే పండుగ క్రిస్మస్ అన్నారు. ఈ పండుగను క్రైస్తవ సోదరులందరూ సుఖ సంతోషాలతో జరుపుకోవా లని ఆకాంక్షించారు. ఏసుక్రీస్తు సమస్త మానవాళిని రక్షించుటకు పరలోకము నుండి మానవ ఆకారంలో ఈ లోకానికి వచ్చారన్నారు. క్రిస్మస్ అనే మాటకు ప్రభువైన ఏసుక్రీస్తును ఆరాధించుట అన్నారు.

... ప్రభుత్వ దాడులు తగదు

(మొదటి పేజీ తరువాయి) పనిచేస్తున్న కార్మిక వర్గాల పట్ల రాష్ట్ర ప్రభుత్వం కడుపు కొట్టినటువంటి ప్రయత్నం చేస్తానని అలాంటి ప్రయత్నం అనుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉవ్వెత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడదామని హెచ్చరించారు. రాష్ట్ర దేశ చరిత్రలోనే అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగల పుట్టించిన తొలి ప్రభుత్వం వైసీపీ దే అని అంగన్వాడీల మనోభావాలను ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ప్రవర్తిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు తులసి ఇందిరా భారతి నందిని నాగరత్న సావిత్రి భవన నిర్మాణ కార్మికులు బి వెంకటేశులు ఆంజనేయులు సునీత తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలుపై ఆరా

సమస్యల గుర్తింపే లక్ష్యం- పరిష్కారానికి ఎమ్మెల్యే చొరవ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : నిత్యం ప్రజల మధ్య తిరిగే జమ్మలమడుగు ఎమ్మెల్యే డా.మూలె సుధీర్‌రెడ్డి ఆదివారం పురపాలిక పరిధిలోని 15వ కౌన్సిల్ వార్డులో మున్సిపల్ చైర్మన్ మూలె హర్ష వర్ధన్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య, వార్డు పర్యవేక్షకులు రాచమల్లు రాజవర్ధన్ రెడ్డితో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే సమస్యలను అడిగి తెలుసుకుంటూ సంక్షేమ పథకాలు అమలవుతున్న తీరుపై ఆరా తీశా రు. వార్డులో కలి యతిరుగుతూ ప్ర తి ఒక్కరినీ పేరు పేరునా పలుక రించడం కనిపిం చింది. వార్డు ప్రజల సమస్యలను ఆసాంతం ఆలకించిన ఎమ్మెల్యే వాటి పరిష్కారానికి వారిలో భరోసా నింపే ప్రయత్నం చేశారు. ముఖ్యంగా వృద్ధులను పలుకరి స్తూ యోగక్షేమాలను ఎమ్మెల్యే అడిగి తెలుసు కోవడం ప్రత్యేకంగా ఆకర్షించింది. పర్యటనలో నేతలకు తేనేటి విందు ఇచ్చేందుకు పలువురు వైకాపా శ్రేణులు పోటీలు పడ్డారు. బాణాసంచా పేలుళ్లు, పూలమాలలతో నేతలకు ఘనస్వాగతం లభించింది. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

సీఎం జగన్‌కు వచ్చే ఎన్నికల్లో బుద్ధిచెప్పండి: టీడీపీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: కరెంటు ఛార్జీలు, బస్సు చార్జీలను పెంచి ప్రజలపై భారం మోపిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికు వచ్చే ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సోముల వారిపల్లె గ్రామంలో బాబు ష్యూరిటీ భవిశ్యత్తుకు కార్యక్రమం లో 40వ రోజు మాజీ ఎమ్మెల్యే వరద పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ముందస్తు మ్యానిఫెస్టోను ఇంటింటా తిరిగి ప్రజలకు వివరిం చారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే సంక్షేమం, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, ఒక్క ఛాన్స్‌తో అధికారం లోకి వచ్చిన జగన్‌మోహన్ రెడ్డి పేద ప్రజలపై భారం వేశారని, పెరిగిన నిత్యా వస రాలతో ప్రతి ఒక్క రు ఇబ్బందులు పడుతు న్నారని అన్నా రు. రాబో యే ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీకి ఓటు వేసి చంద్ర బాబును ముఖ్య మంత్రిని చేసుకోవాలని తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాల వారికి సమన్యా యం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకు లు నంద్యాల కొండారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్‌చైర్మెన్ ఆసం రఘురామిరెడ్డి, సిద్దారెడ్డి నాగమునిరెడ్డి, స్థానిక నాయ కులు, మాజీ సర్పంచ్ సాంబశివుడు, శివ, వెంకటే శు, సురేంద్ర, రామకృష్ణ, రామాంజి నేయులు, ఇల్లూరి రమణ, ఇల్లూరి బాలాజి, అశోక్, తాటి సురేంద్ర పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో నిరసన తెలిపిన అంగన్వాడీలు

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక ఐసిడి ఎస్ కార్యాలయం ఆవర ణంలో ఏఐటియుసి నాయ కుడు పి చంద్రశేఖర్ క్లస్టర్ అధికారిని రాణి జ్యోతి ఆధ్వ ర్యంలో 13 రోజు ఆదివారం ఏఐటియుసి స్థానిక మూడు కూడలిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఏఐటియుసి నిరసన కార్యక్రమంలో భాగంగా కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకుడు పి చంద్రశేఖర్ మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్ సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమం కొనసాగిస్తామని అన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి అంగన్వాడి సమస్యల విషయంలో ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు జిల్లాలో పర్యటన చేస్తున్న సీఎం జగన్మోహన్ రెడ్డికి అంగ న్వాడి కష్టాలు కన్నీళ్లు తెలి యదా అని ప్రశ్నించారు. అభివృద్ధి అంటే కడప నగరమే అభివృద్ధి అనుకో వడం బ్రహ్మ భ్రాంతి అన్నా రు. 13 రోజులు అయినప్పటికీ రాష్ట్ర సీఎంకు ఏమాత్రం అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ స్పందించకపోవడంతో ఉద్యమం మరింత ముందుకు తీసుకెళ్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు క్రిస్మస్ పండగ సందర్భంగా అంగన్వాడి వారి వారి నివాసాల పండగ ఏమాత్రం జరుపుకోలేదని తెలిపారు. అంగన్వాడి కన్నీళ్లు రాష్ట్ర నీకు మంచిది కాదన్నారు అంతకుముందే ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకురాలు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బలిజల పేరుతో వైసిపి నేతలపై బురద జల్లడం సరికాదు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : బలిజ సమాజిక వర్గం ఎప్పుడూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే ఉంటుం దని, కొంత మంది అడ్రస్ లేని వ్యక్తులు కులానికి పార్టీకి అపా దించడం ఏంటని కుడా చైర్మెన్ సింగసాని గురు మోహన్ ప్రశ్నించారు. ఆదివారం ఈ సందర్భంగా కడప నగరంలోని జిల్లా వైసిపి కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో అయన మాట్లాడుతు బలిజ వర్గానికి సంబంధం లేని వ్యక్తులు తప్పుడు ప్రకటన ఇవ్వడం హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. కులానికి పార్టీకి అడ్డదారుల్లో విభేధాలు అపాదించడం సమం జసం కాదని, దైర్యంగా ముందుకు వచ్చి మీడి యా ముఖంగా నేరుగా చెప్పే దమ్ము లేని వ్యక్తులు ఇలా వ్యవహరించడం తగదన్నారు. దుష్ప్రచారం మాను కుంటే బాగుంటుందని, మానుకోకపోతే తగిన బుద్ది చెబుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో వైసిపి బలిజ నాయకులు కోలా కొండయ్య, ఎన్నారై తోట కృష్ణ, చెన్నంశెట్టి మురళి, కిరణ్, ప్రసాద్, సాయి దత్త, బండి బాబు, సత్యం, మహిళా నాయకురాలు పత్తి రాజేశ్వరి, మల్లేశ్వరి పాల్గొన్నారు.

కొవ్వొత్తుల ర్యాలీ

విశాలాంధ్ర - కమలాపురం : అంగన్వాడీలు సమ్మెలో ఆదివారం భాగంగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియుసి జిల్లా నాయకు డు కామనూరు శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక మూడు రోడ్ల కూడలిలో కోవ్వతులతో ప్రదర్శన నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయ కురాలు లక్ష్మి కార్మిక సంఘాలు పాల్గొన్నారు.

గంటా నరహరి ట్రస్ట్ ఆధ్వర్యంలో చీరల పంపిణీ

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేట మండల పరిధిలోని కొమ్మివారిపల్లి అరుంధతి వాడ లో టిడిపి నేత గంటా నరహరి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం చీరలు పంపిణీ, ఈ కార్యక్రమంలో రాజంపేట మండల అధ్యక్షులు గన్నే సుబ్బ నరసయ్యానాయుడు, ఎన్ఆర్ఐ టిడిపి కువైట్ ప్రధాన కార్యదర్శి మల్లిమారోతు, మారుతి, మహేష్, సిసింద్రీ, కార్తీక్ సమక్షంలో పంపిణీ చేశారు.అరుంధతివాడ టిడిపి నాయకులు సిద్దారపు రామ్ మోహన్, సిద్దార పు శంకరయ్య, కార్తీక్, గోంటు మహీంద్రా, గోంటుసాయి మరియు గ్రామస్తులు సమక్షం లో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంటా నరహరి చేస్తున్న సేవా కార్యక్రమాల పట్ల మహిళలు, గ్రామస్తులు భవిష్యత్తుకు గ్యారెం టీ పాపులేట్స్ తో చీరలు పంపిణీ లాంటి కార్యక్రమాలు ద్వారా టీడీపీ పార్టీకి మరింత ఆదరణ లభిస్తుందని తెలియజేశారు.

టిడిపి నగర మైనార్టీ అధ్యక్షులుగా పఠాన్ ఖాజా పీర్‌ను నియామకం

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : టిడిపి నగర మైనార్టీ అధ్యక్షులు గా పఠాన్ ఖాజా పీర్ ను నియమిస్తూ కడప టిడిపి ఇన్చార్జ్ మాధవి రెడ్డి ఉత్తర్వులు జారి చేశారు. ఆదివా రం ద్వారకా నగర్ లోని ఆమె కార్యా లయంలో ఇతనికి నియామక పత్రం అందిస్తూ అభినందనలు తెలిపారు.ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికలు సమీపి స్తున్న తరుణంలో యువత చక్కగా పనిచేసే టిడిపిని అధికారంలోకి తీసుకొచ్చేలా కృషి చేయాలని సూచించారు. తన నియామకా నికి కృషిచేసిన మాధవి రెడ్డి, పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాస్ రెడ్డి లకి కడప టిడిపి నగర మైనార్టీ అధ్యక్షులు పఠాన్ ఖాజా పీర్ కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీదేవి, భూదేవి సమేత మహావిష్ణువు కళ్యాణోత్సవం

విశాలాంధ్ర - రామాపురం : మండలం బండపల్లె గ్రామంలోని కంభారాయుని కొండపై వెలసిన మహావిష్ణువు ఆలయంలో వైకుం ఠ ఏకాదశి సందర్భంగా జరిగిన శ్రీదేవి, భూదేవి సమేత మహా విష్ణువు కళ్యాణోత్సవంలో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఆలయం లోని మహావిష్ణువు, గణపతి, ఆంజనేయస్వామి, అక్కదేవతలకు ఆయన పూజలు గావించారు. ఆలయ పూజారులు తీర్థ ప్రసాదాలు అందచేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఈఆలయంలో మనస్సుకు ప్రశాంతతతో కూడిన వాతావరణం ఉందన్నారు. ఈ ఆలయాన్ని మంచి ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దు తామన్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా అత్యంత వైభవంగా పూజా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కోటి బసిరెడ్డి, వైస్ ఎంపిపి రవిశంకర్ రెడ్డి, షిరిడీ సాయి మహిళా కళాశాల అధినేత చలమా రెడ్డి, రెడ్డిబాబు, మనోజ్, బయారెడ్డి, జనార్ధన రెడ్డి, రవీంద్రా రెడ్డి, రామాంజులు రెడ్డి,బసయ్య, ముసలయ్య, శ్రీను, భరత్ తదితరులు పాల్గొన్నారు.

కన్నులు పండుగగా సిద్ది కనక మహాలక్ష్మి మహోత్సవం

విశాలాంధ్ర - రాజంపేట: అత్యంత విశిష్ట మైన మార్గశిర త్రయోదశి శుభ సందర్భంగా ఆదివారం పట్టణ కేంద్రంలోని ఆర్ఎస్ రోడ్డులో ఉన్నటువంటి కాకతీయ విద్యాసంస్థల ప్రాంగణంలో శ్రీ కార్తికేయ పూజా సామాగ్రి నిర్వాహకుడు, సినీ డైరెక్టర్ గాడి శివమణి రెడ్డి ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ సర్వ కార్య సిద్ధి కనక మహాలక్ష్మి అమ్మవారి మూడవ వార్షికోత్సవ పూజా మహోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అమ్మవారి ఆకుపచ్చ మాలాధారణ ధరించిన భక్తుల తో పాటు మహిళలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలు పొందారు. ముందుగా గణపతి హోమం, లక్ష్మీ హోమం, పుష్పాభిషేకం, లక్ష్మి కుబేర కుంకుమార్చన, శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి పంచామృతాభిషేకం కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం పట్టణ పురవీధుల్లో శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహకుడు గాడి శివమణి రెడ్డి మాట్లాడుతూ రాజంపేట పట్టణ కేంద్రంలో గత మూడు సంవత్సరాల నుండి సిద్ది కనక మహాలక్ష్మి అమ్మవారి మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

మసీదు నిర్మాణానికి రూ.50వేలు విరాళం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని అగాడి వీధిలో నూతనంగా మధరస మరియు మసీద్ నిర్మాణం కొరకు శంకు స్థాపన చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో వి ఎస్ అమీర్ బాబు మాట్లాడుతూ ముస్లిం మైనార్టీ పిల్లలందరూ చదువులో వెనుకబడి ఉన్నారు. ముఖ్యంగా నిరక్షరాస్యత ఎక్కువగా ఉండాది కాబట్టి ఈ మధురాస ను ఎక్కువగా పేద ప్రజలు నివసించే ప్రాంతంలో నిర్మించడం జరుగుతుంది కాబట్టి దీనిని అందరూ కలిసి సద్వినియోగం చేసుకొని ముస్లిం మైనార్టీ పిల్లలందరూ బాగా చదివి ఉన్నతమైన స్థాయిలో ఎదరాలని చెప్పి కోరడం జరిగింది. ప్రతి ఒక్కరు గురువును గౌరవించి వారి యొక్క ఆశీర్వాదాలు తీసుకో వాలని చెప్పి వి ఎస్ అమీర్ బాబు చెప్పడం జరిగింది. ఈ మసీద్ మరియు మద్రాస నిర్మాణం కొరకు వి ఎస్ అమీర్ బాబు 50000 రూపాయలు ఆర్థిక సహాయం ఇవ్వడం జరిగింది ఈ విషయంపై ముస్లిం మైనార్టీ సోదరులు, మతపెద్దలు, హిమాము లు, అన్ని రాజకీయ పార్టీ నాయకులు అందరూ కలిసి ఆశాభావం వ్యక్తం చేయడం జరిగింది. అలాగే కడప నగరంలోని ముస్లిం మైనార్టీలు అందరూ కలిసి ఈ మదరాస మరియు మసీద్ నిర్మా ణం కొరకు తమ వంతు సహాయం చేయాలని చెప్పి కోరడం జరిగినది.

ప్రజలను మోసం చేసిన వైసీపీ ప్రభుత్వం: జనసేన

విశాలాంధ్ర-సిద్దవటం : సిద్దవటం మండలం భాజీ పల్లె గ్రామంలో ఆదివారం రాజం పేట నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త అతి కారి దినేష్ ఆధ్వర్యంలో పవనన్న ప్రజా బాట గడప గడప తిరుగుతూ ప్రభుత్వ వైఫల్యం ఎండగడుతూ ప్రజలకు తెలియజేశారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఆంధ్రప్రదేశ్ కు రాజధాని లేకుండా చేశారని ఒక రాజ దానికిగతి లేదు కానీ మూడు రాజధానులు కడతామని నాలుగు సంవత్సరాలుగా కల్లబొల్లి మాటలు చెబుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని వైసిపి ప్రజా ప్రతినిధుల మాటలు ఎవరూ నమ్మవద్దని ఏపీలో రోడ్ల పరిస్థితి చూస్తూ ఉంటే పక్క రాష్ట్రం వాళ్ళు నవ్వుకుం టున్నారని అభివృద్ధి లేని రాష్ట్రం ఏపీ రాష్ట్రమని కేవలం సంక్షేమ పథకాలు బటన్ నొక్కుతున్నాము అంటూ గొప్పలు చెప్పుకుంటున్న వైసిపి పార్టీ ప్రజలపై అధిక పెను బారాలు మోపారని నిత్యవసర వస్తువులు కరెంట్ బిల్లులు, బస్ చార్జీలు పెట్రోల్ డీజిలు పరీతంగా రేట్లు పెంచారని పవనన్న ప్రజా బాటలో కరపత్రాలు పంచుతూ ప్రజలకు తెలియజేశారు. జనసేన పార్టీలో భారీగా యువత జనసేన పార్టీలో చేరారు శ్రీరామ్ నగర్ కాలనీ నందు ఉన్న కోదండరాముని ఆలయంలో జనసేన తెలుగుదేశం పార్టీ కూటమి అధికారంలోకి రావాలని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా యువ నేత జగన్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సాంబశివారెడ్డి సిద్ధవటం సర్పంచ్ ప్రతినిధిఓబులయ్య, ఉపసర్పంచ్ హిదాయత్ జిల్లా పరిషత్ చైర్మన్ మునిస్వామి, శ్రీనివాస్ రెడ్డి, ఎం నాగరాజా, ఎల్ శ్రీనివాసులు మైనార్టీ సోదరులు మహబూబ్ బాషా, గౌస్ జనసేన పార్టీ వీర మహిళలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన బత్యాల

విశాలాంధ్ర - రాజంపేట: సంక్రాంతి పండగను పురస్కరించుకుని మందపల్లి గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేసిన శ్రీ మారమ్మ తల్లి క్రికెట్ టోర్నమెంట్ కు మందపల్లి యువత ఆహ్వానం మేరకు మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు ముఖ్యఅతిథిగా హాజరై టోర్నమెంట్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా బత్యాల మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న యువకుల్లో ప్రతిభ దాగి ఉంటుందని తెలిపారు. ఆ ప్రతిభను వెలికి తీయాలంటే ప్రతి ఒక్కరు చిన్నప్పటి నుంచి చురుగ్గా చదువుతో పాటు క్రీడల్లో పాల్గొనాలని యువతకు పిలుపునిచ్చారు.ఒక క్రికెట్ టోర్నమెంటే కాకుండా సాయంత్రం సమయంలో కబడ్డీ వాలీబాల్, పరుగు పందెం లాంటి ఆటలపోటీల్లో తోటి యువతతో కలిసి ప్రతిరోజు పాల్గొని ఆడుకుంటే మంచి జ్ఞాపక శక్తి తో పాటు మానసిక ఉల్లాసం లభిస్తుందని అదేవిధంగా వ్యాధులు కూడా దరి చేరవని వివరించారు. ప్రస్తుతం మారమ్మ క్రికెట్ టోర్నమెంట్ లో మొత్తం 30 టీములు పాల్గొంటు న్నాయని వీరందరూ కూ డా శ్రద్ధతో టోర్నమెంట్లో పాల్గొని విజేతలుగా నిలవాలని తెలిపారు.ప్రతి సంవత్సరం సంక్రాంతి కి కొద్దిరోజుల రోజుల ముందుగా ఇలాంటి క్రికెట్ టోర్నమెంట్ మందపల్లి గ్రామంలో నిర్వహించ దం ఆనందాయకు మని అన్నారు.

ఈ కార్యక్రమానికి పిలవగానే ఆయన అమూల్యమైన సమయాన్ని కేటాయించి హాజరైనందుకు గ్రామస్తులు ధన్యవాదాలు తెలియజేసి శాలువాతో కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమం లో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, క్రీడాకారులు యువకులు పాల్గొన్నారు.

పూదోట రైతులను ఆదుకోవాలి: కాంగ్రెస్

విశాలాంధ్ర-పులివెందుల: నష్టాలబాటలో పయని స్తున్న పూదోట రైతులను ఆదుకోవాలని కాంగ్రెస్‌పార్టీ పులివెందుల అసెంబ్లీ సమన్వయ కమిటీ సభ్యులు కేతిరెడ్డి తిరుపాల్‌రెడ్డి కోరారు. పులివెందుల ప్రాంత పరిధిలో సాగవుతున్న పూదోటలను ఆదివారం ఆయన పరిశీలిం చారు. ఈ సందర్భంగా సాగు, దిగుబడి, రాబడి తదితర అంశాల గురించి ఆయన తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దఫా ప్రకృతి అనుకూలించని కారణంగా పూదోట రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. వాణిజ్య, వ్యాపార, ఆహార, ఉద్యాన పంటలతో పాటు వివిధ రకాల పూలను సాగు చేయడం రైతులు అలవరచు కున్నారని తెలిపారు. ప్రతి ఏటా అక్టోబరులో పూల సాగు చేపట్టడం రైతులకు అలవాటు అన్నారు. ఈ క్రమంలో చాలా మంది రైతులు ఎన్నో ఆశలు నింపు కుని పూలసాగు చేపట్టార న్నారు. అదీగాక అక్టోబరు నుంచి మార్చి వరకు పండు గలు, పర్వ దినాలు, జాతరలు, తిరుణాళ్ళ, చల్లముద్ద వేడుకలు రావడంతో పూలకు గిరాకీ ఉంటుందని రైతులు ఆశించారు. స్థానికంగానే కాకుండా సుదూర ప్రాంతాలకు కూడా పూలను ఎగుమతి చేస్తారు. అయితే ఈ దఫా మాత్రం పూలసాగు రైతులకు ప్రతి కూల పరిస్థితులు ఏర్పడం తో గిట్టుబాటు కాలేదన్నారు. ప్రభుత్వం స్పందించి పూల సాగు రైతులకు పరిహారం అందించడంతో పాటు తదుపరి సాగుకు ప్రత్యామ్నాయంగా ఉచితంగా విత్తనాలు, ఎరువులు అందించాలని రైతాంగం తరుపున ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తిరుపాల్‌రెడ్డి వెల్లడించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతు రుణమాఫీ అమలు చేస్తామని తెలిపారు.

క్రీడలలో సత్తా చాటిన గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులు



విశాలాంధ్ర-పోరుమామిళ్ల : రేణిగుంట గిరిజన గురుకుల పాఠశాలలో జరిగిన జోన్-4 క్రీడలలో పోరుమామిళ్ల గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులు అయిన ఆర్.అజయ్‌నాయక్ చెస్ క్రీడలో ప్రథమ బహుమతి, వి.వెంకటేష్ తృతీయ బహుమతి సాధించారు. అలాగే రన్నింగ్ 200మీటర్ల మరియు 400మీటర్లలో తృతీయ బహుమతి ఆర్.అజయ్‌నాయక్ సాధించారు. ఈ ప్రైజ్‌లను శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బి.మధుసూదనరెడ్డి చేతుల మీదుగా తీసుకోవడం జరిగింది. ఈ విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ బి.చెన్నకృష్ణయ్య, హాస్టల్ వార్డెన్ సి.శ్రీనివాసులరావు, పీఈటీ సీహెచ్ అనిల్ మరియు పాఠశాల సిబ్బంది అభినందించారు.

వైభవంగా హనుమద్ వ్రతం

విశాలాంధ్ర-వేంపల్లె: చక్రాయపేట మండలం గండిక్షేత్రంలో ఆదివారం హనుమద్ వ్రతం వైభవంగా నిర్వహించారు. తిరుమల నుంచి విచ్చేసిన అర్చక స్వాములు ఉదయం స్వామి వారి సభా అనుజ్ఞ పుణ్యహావచనం, పంపా కలశ ప్రతిష్ఠ, హనుమత్ కలశ ప్రతిష్ఠ, అగ్ని ప్రతిష్ఠ (హోమము) తోరగ్రంధి పూజ, కంకణ ధారణ హనుమత్ వ్రత కథలు, మహా పూర్ణాహుతి, శాత్తుమరై, పంప కలశ, హనుమత్ కలశ ఉద్వాసన, సంప్రోక్షణ, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా కమలాపురం శాసనసభ సభ్యులు రవీంద్రారెడ్డి, పంచాయతీరాజ్ ఇంజనీరు ఇన్ చీఫ్ బాలూనాయక్‌లు స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఈవో ముకుందరెడ్డి, అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌తో 'భూపేష్' భేటీ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని వైకోడూరు గ్రామ మాజీ సర్పంచ్ ఎస్.శివారెడ్డిని ఆదివారం నియోజకవర్గ టీడీపీ బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి కలుసుకున్నారు. కోడూరులోని మాజీ సర్పంచ్ స్వగృహానికి చేరుకున్న భూపేష్ శివారెడ్డితో కొద్దిసేపు ఏకాంతంగా చర్చలు జరిపారు. శివారెడ్డిని భూపేష్ కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. మర్యాద పూర్వకంగానే ఈ భేటీ జరిగినట్లు సమాచారం. అంతకుముందు శివారెడ్డి భూపేష్ ను దుశ్శాలువలు, పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, పార్టీ మండల పర్యవేక్షకులు చదిపిరాళ్ల జయరామిరెడ్డి, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

రైతు సంఘ మహాసభల కరపత్రాలు ఆవిష్కరణ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : జనవరి 6, 7 తేదీలలో ఎర్రగుంట్లలో జరుగు ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘ జిల్లా 19వ మహాసభలకు సంబంధించిన కరపత్రాలను ఆదివారం ఇక్కడ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎంవి సుబ్బారెడ్డి, పోతిరెడ్డి భాస్కర్ మాట్లాడుతూ రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే విధంగా మహాసభ వేదిక కానుందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులు ఇల్లూరు కృష్ణారెడ్డితో పాటు సీపీఐ, ఏఐటీయూసీ,రైతు సంఘం నాయకులు భవానీశంకర్, రమేష్, రాధాకృష్ణ, దయాకర్, ఓబులేసు, మహానందరెడ్డి, చిన్నపరెడ్డి, శ్రీనివాసరెడ్డి, రమణారెడ్డి, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌టియు నగర శాఖ నూతన కార్యవర్గం ఎంపిక

విశాలాంధ్ర– కడప కార్పొరేషన్ : ఎస్ టి యు నగర శాఖా రెండు సారి అధ్యక్షుడు గా ఎస్ సదిక్ అలీ.. వి వి ఆర్ ఎస్ టి యు భవన్ కడప లో కడప అర్బన్, రూరల్ రీజనల్ కౌన్సిల్ మీటింగ్ జరగింది. రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నగర శాఖా అధ్యక్షులుగా ఎస్ సాదిక్ అలీ, ప్రధాన కార్యదర్శిగా సంజీవ రాయుడు, ఆర్థిక కార్యదర్శిగా ఎస్ .అస్లం ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఎన్నుకున్నారని ఎస్ టి యు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పి రమన రెడ్డి, వెంకట సుబ్బయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుర పాలక ఉపాధ్యాయ, పాటశాలల సమస్యల పరిష్కారం కోసం అంకిత భావంతో పని చెయ్యలన్నారు. నగర శాఖా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి లు మాట్లాడుతూ మునిసిపల్ ఉపాధ్యాయ సమస్యలు అన్ని ఒక ప్రణాళిక ప్రకారం ఒక్కటిగా పరిష్కారని కై కృషి చేస్తానన్నారు.అన్నీ వేళల ఉపాధ్యాయ సమస్యలు పై నిరంతరం పోరాటం చేస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మున్సిపల్ కన్వీనర్ రవి శంకర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఎమ్ డి ఇలియాస్ బాషా,ఎస్ టి. యు జిల్లా మైనార్టీ కన్వీనర్ ఎస్ నజీబుల్లా, రీజనల్ కన్వీనర్ వాజిద్, జిల్లా ఆర్థిక కార్యదర్శి ఎస్. మహబూబ్ బాషా , బాబు పద్మాకర్. పాల్గొన్నారు.

సీఎం జగన్‌ను కలిసిన మండల నాయకులు

విశాలాంధ్ర–అట్లూరు : ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మూడు రోజుల కడప జిల్లా పర్యటనలో భాగంగా శనివారం బద్వేల్ నియోజకవర్గం గోపవరం మండలం వద్ద బద్వేల్ నెల్లూరు ప్రధాన జాతి రహదారి పక్కన సెంచరీ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం కార్యక్రమంలో అక్కడికి వచ్చిన జగన్మోహన్ రెడ్డిని అట్లూరు మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. అట్లూరు మండలంలోని పలు సమస్యలను వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. త్వరలో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో మండల సమస్యలపై ఆరా తీయగా సోమశిల ముంపు గ్రామాలైన చింతవార్లపల్లె, ఆకు తోటపల్లి, ఈశ్వర్ బొట్లపల్లె గ్రామాలసమస్యల నష్టపరిహారం విషయమై వినతి పత్రం అందజేయగా ఆయా గ్రామాల సమస్యలపై సంబంధిత ఇరిగేషన్అధికారులకు డ్రాఫ్ నోటిఫికేషన్ డిక్లరేషన్ తదితర పనులు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేస్తామని తెలియజేయడంతో ముంపు వాసులు ఆనందం వ్యక్తం పరుస్తు న్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఇంచార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య, మండలపార్టీ అధ్యక్షుడు ముడమాల ప్రభాకర్ రెడ్డి, మాజీజడ్పిటిసి రామకృష్ణారెడ్డి, స్టేట్ ఫారెస్ట్ డైరెక్టర్ మల్లికార్జున్‌రెడ్డి, జిల్లా పశుసంవర్ధ శాఖ అధ్యక్షుడు మాధవరెడ్డి, జెసిఎస్ కన్వీనర్ మల్లికార్జున్‌రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు ముడమాల బాల మునిరెడ్డి, బోవిల్ల లక్ష్మి నర్సరెడ్డి, సిద్దవటం. పెంచల్ రెడ్డి బద్వేల్ కౌన్సిల దుద్దుకూరు సత్యం పాల్గొన్నారు.

అంగన్వాడీలకు ప్రభుత్వం వెంటనే న్యాయం చేయాలి

విశాలాంధ్ర–బద్వేల్ : గత కొద్దిరోజులుగా అంగన్వాడీలు తమ న్యాయమైన కోరికల సాధనకై చేస్తున్న నిరసనలకు వెంటనే ప్రభుత్వం న్యాయం చేయాలని బద్వేలు నియోజవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకి రుషికేశవ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. రెండు మూడు సంవత్సరాల వయసులో ఉన్న చిన్న పిల్లల్ని తల్లివడి నుండి మొట్టమొదటిగా అడుగుపెట్టేది అంగన్వాడీల వద్దలకేనని తల్లి తర్వాత ఆ పిల్లలకు చూసేది అంగన్వాడీ లేనని రుషికేశవ తెలిపారు. అంగన్వాడీలపై వైసీపీ ప్రభుత్వం కక్ష కట్టినట్టు వ్యవహరి స్తున్నారు. తమ హక్కుల సాధనకై అంగన్వాడి సెంటర్ల తాళాలు వారు తాళాలు వేస్తే వాటిని బద్దలు కొట్టడం దారుణమన్నారు. సమ్మెకు వెళ్లిన రెండో రోజుకే అంగన్వాడీ సెంటర్లు తాళాలు బద్దలు కొట్టడం చూస్తే వారి పట్ల వైసిపి ప్రభుత్వం ఎంత కక్షకట్టిందో అర్థమవుతుందన్నారు. చిన్నపిల్లల పట్ల అంగన్వాడీలు చూపించే మమకారం బాధ్యత ఈ రాక్షస ప్రభుత్వానికి ఏం తెలుస్తుందని ఋషి కేశవ అన్నారు. అంగన్వాడీలకు ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు తక్షణమే నెరవేర్చాలని అదేవిధంగా సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాడ్యుటి వర్తింపుచేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ప్రతి రోజూ కొంత సమయం భగవంతునికి కేటాయించాలి

విశాలాంధ్ర–కడప కలెక్టరేట్ : ప్రజాపిత బ్రహ్మా కుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం, కడప ఓం శాంతి నగర్ సేవాకేంద్రం నందు ఆదివారం ఉదయం 8గంటల కు కడప నగరంలోని మీడియా ప్రతినిధులతో సమావేశము నిర్వహించారు. ముందుగా ఈ సమావేశమునకు ముఖ్యఅతిథులుగా తిరువణ్ణామలై నుండి విచ్చేసిన రాజయోగిని బ్రహ్మా కుమారి ఉమ దీది మరియు విశాఖపట్నం నుండి విచ్చేసిన రాజయోగిని బ్రహ్మా కుమారి శివలీల అక్కయ్య ఈ సమావేశమునకు హాజరైన మీడియా ప్రతినిధులను బ్రహ్మా కుమారి ప్రదీప అక్కయ్య స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆంధ్రా, కర్ణాటక సబ్–జోన్ అదనపు ఇన్‌చార్జ్ రాజయోగిని బ్రహ్మా కుమారి గీత దీది కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజయోగిని బ్రహ్మాకుమారి ఉమ దీది మాట్లాడుతూ భగవంతుని జ్ఞాపకం చేసుకోవడం ద్వారా శక్తులను పొందగలరని తద్వారా సుఖశాంతులు లభిస్తాయి అని తెలియజేశారు. రాజయోగిని బ్రహ్మా కుమారి గీత దీది మాట్లాడుతూ ప్రతిరోజూ కొంత సమయం భగవంతుని ఇల్లు అయిన ఇక్కడికి వచ్చి ఈ వాతావరణంలో రీఫ్రెష్ అయినట్లైతే, మీ దినచర్య చాలా ప్రశాంతంగా జరుగుతుంది కనుక మీరందరూ తప్పనిసరిగా అనుభూతిని పొందగలరని ఆశిస్తున్నానని తెలిపారు. రాజయోగిని బ్రహ్మా కుమారి శివలీల అక్కయ్య తన ప్రసంగంలో ఉత్తమ గుణములను భగవంతుని నుండి ప్రేరణ పొందుట గురించి తెలియజేస్తూ సర్వ శక్తివంతుడైన భగవంతుడు స్థాపించిన సంస్థ గురించి పరిచయం చేశారు. నిరాకారుడైన జ్యోతిర్బిందువైన భగవంతుడు నేర్పిస్తున్న రాజయోగమును అభ్యసించినట్లయితే మానసిక ప్రశాంతత లభిస్తుంది. తద్వారా రోజువారి విధులను సక్రమముగా నిర్వహించగలరని తెలిపారు. ఆత్మజ్ఞానం, పరమాత్మ జ్ఞానం మరియు కర్మ గుహ్యరహస్యం తెలుసుకొని రాజయోగాన్ని అభ్యసించి, సద్గుణాలను మరియు శక్తులను భగవంతుని ద్వారా నింపుకొని, పరివర్తన చెందితే తమ కుటుంబ వాతావరణంలో ప్రశాంత ఏర్పడుతుందని తమ వృత్తిని సంతృప్తితో నిర్వహించగల రని అన్నారు. అనంతరం మీడియా ప్రతినిధుల సందేహాలకు సంతృప్తికరమైన సమాధానములు ఇచ్చారు. చివరిగా మెడిటేషన్ అభ్యాసం చేయించి, తన ప్రసంగాన్ని ముగించారు.

బాబు ష్యూరిటి-భవిశ్యత్తుకు గ్యారెంటీలో ప్రవీణ్‌కుమార్ రెడ్డి

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా బాబు ష్యూరిటి–భవిశ్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆదివారం ఉదయం 7గంటలకు వైఎంఆర్ కాలనీలోని పెద్దమ్మ చెట్టు, రాయుడు టీ స్టాల్ వద్ద పరిసర ప్రాంతాలలో మరియు సాయంత్రం 5గంటల నుండి మున్సిపాల్టీ పరిధిలోని 41వ వార్డ్ నెహ్రూ రోడ్డులో నిర్వహించారు. భవిశ్యత్తుకు గ్యారెంటీ పథకాలను, ముందస్తు మేనిఫెస్టోలోని సూపర్‌సిక్స్ పథకాలను ప్రజలకు విరిస్తూ కరపత్రాలను పంచారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ అధికారం లోకి వస్తే మహశక్తి పథకం కింద 18సంవత్సరాలు నిండిన స్త్రీలకు ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ.1500 అందచేస్తామని, అలాగే తల్లికి వందనం పథకం పేరుతో ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికి ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15 వేలు అందిస్తామన్నారు. అదే విధంగా దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా అందిస్తామని పేర్కొన్నారు. మహిళలకు బస్సు ప్రయాణం ఉచితంగా టికెట్‌లేని ప్రయాణం అని, అలాగే నిరుద్యోగులకు యువగళం నిధి కింద నెలకు రూ.3వేలు అందిస్తామని చంద్రబాబు పేర్కొన్నారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో 41వ వార్డ్ ఇంచార్జ్ సూలం శివప్రసాద్, మహేష్, సుబ్బయ్య, బాలరాజు, వెంకట య్య బాబు, కొండయ్య, నరసింహ, వెలవలి పద్మ నాభరెడ్డి, కడప పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరయ్య, షరీఫ్ కవి, మాబుసున్న, మధుబాబు, పరీఫ్, కరీముల్లా,కార్యకర్తలు, నందమూరి అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

పెండింగ్ బకాయిల చెల్లింపులు ఎపుడు?

విశాలాంధ్ర–కడప కార్పొరేషన్ : ఉద్యోగ, ఉపాధ్యాయులు అత్యవసరాల నిమిత్తం పొదుపు చేసుకున్న సొమ్మును చెల్లించకుండా నెలలు, సంవత్సరాల తరబడి పెండింగ్ లో ఉంచడం అన్యాయమని ఎస్.టి.యు రాష్ట్ర నాయకులు కె.బాలగంగిరెడ్డి, ఎస్.ఎం.డి. ఇలియాస్ భాష లు పేర్కొన్నారు.ఆదివారం కడపలోని వివిఆర్ ఎస్టీయు భవన్ నందు నిర్వహించిన కడప పరిసర మండలాల ఎస్టీయు కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న బాలగంగిరెడ్డి,ఇలియాస్ భాష మాట్లాడుతూ ,పిఎఫ్,ఏపిజిఎల్ఐ,సరెండర్ లీవ్,మెడికల్ రీయంబర్స్ మెంట్ తదితర బిల్లుల చెల్లింపులో జరుగుతున్న తీవ్ర జాప్యాన్ని నిరసిస్తూ,త్వరలోనే ఎస్టీయు పక్షాన ఉద్యమా నికి శ్రీకారం చుడతామన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు తమ జీతాల నుండి ప్రతి నెలా మినహాయించి, వారి ఖాతాల యందు పొదుపు చేసుకున్న సొమ్మును తీసుకోవాలన్నా కూడా,నెలల తరబడి ఎదురు చూసి, ఇబ్బందులకు గురవడం ఈ ప్రభుత్వ హయాంలోనే చూస్తున్నామన్నారు. సకాలంలో డబ్బులు అందక వివాహాలు లాంటి అత్యవసర కార్యక్రమాలను కూడా వాయిదా వేసుకోవాల్సిన దుస్థితి నెలకొందన్నారు. పి.ఆర్.సి మరియు డి.ఎ బకాయిల చెల్లింపులు పదవీవిరమణ తరువాత చెల్లిస్తామనే కొత్త ఆనవాయితీకి తెరలేపడం సరికాదన్నారు. నిరుపయోగమైన హెల్త్ కార్డులు పనిచేయక,వైద్య ఖర్చుల నిమిత్తం అప్పులు చేసి,చెల్లించిన మెడికల్ రీయంబర్స్ మెంట్ బిల్లులకు మోక్షం కలిగించా లన్నారు. జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శి రమణారెడ్డి, వెంకట సుబ్బ య్యలు మాట్లాడు తూ, ప్రాథమిక పాఠశాలల ను నిర్వర్యం చేసి, చిన్న పిల్లలకు విద్యను దూరం చేసే 3,4,5 తరగతుల విలీన ప్రక్రియను ఉపసంహారిం చుకొనే విధంగా జి.వో నెం: 117ను రద్దు చేయాలన్నా రు. ప్రభుత్వం చేసే విద్యాసంస్కరణలు విద్యావ్యవస్థకు మేలు చేసేవిగా ఉండాలే తప్ప విద్యను దూరం చేసి, పిల్లల భవి ష్యత్తును దెబ్బతీసే విధంగా ఉండకూడదన్నారు. ఓపియస్ తప్ప జిపిఎస్ లాంటి ఏ ప్రత్యామ్నయాన్ని అంగీకరించే ప్రసక్తే లేదన్నారు. కెజిబివి ఉద్యోగులను రెగ్యులర్ చేసి, ఎంటిఎస్ వర్తింపజేయా లన్నారు. ఈ నెలాఖరులోగా పెండింగ్ బిల్లులను చెల్లించకపోతే జిల్లాలోని పిఎఫ్, ఏపిజిఎల్ఐ కార్యాలయాల ముట్టడికి పిలుపునిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రనాయకు లు సురేష్ బాబు, రవిశంకర్ రెడ్డి, జయరామయ్య, సుదర్శన్ రెడ్డి, జిల్లానాయకులు మహబూబ్ భాష,వీరశేఖర్, పెంచలయ్య,మండల నాయకులు సాధిక్ అలీ,భాస్కర్, ఓబన్న, హరినాథ్,మహబూబ్ భాష,వాజిద్, రామ్మోహన్, తుల సీధర్, సంజీవరాయుడు, సుబ్బరాయుడుపాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకలకు ముస్తాబవుతున్న చర్చీలు

విశాలాంధ్ర– రామాపురం : రామాపురానికి తలమానికంగా ఆర్సిఎం చర్చి ఉంది. క్రిస్మస్ వేడుకలకు మండలంలోని ఆర్సిఎం చర్చితో పాటు పలు గ్రామా ల్లోనే చర్చిలు ప్రార్థనలకు. భజనలకు. అనుగుణంగా విద్యుత్ దీపాలతో పాటు క్రిస్మస్ తాతలను ఏర్పాటు చేశారు. రంగు రంగులతో చర్చలను తీర్చిదిద్దారు. మండల కేంద్రంలోని ఆర్సిఎం చర్చి పాఠశాల మైదానం లో ఈ ఆర్సిఎం చర్చి విశాలంగా ఉండదంతో పలు రకాల ప్రభుత్వ కార్యక్రమం సంబంధించిన సమావేశాలకు గ్రామీణ జిల్లా జోనల్ స్థాయి క్రీడలకు ఈ చర్చినీ వినియోగిస్తున్నారు. దీంతో ఈ ఆర్సిఎం చర్చి బహుళ ప్రయోజకరంగా ఉండడంతో విశేష ఆదరణ కనబడుతుంది. ముందు రోజు నుండే ఆర్.సి.యం చర్చిలో ఆదివారం నుంచి ఏసు ప్రభు భక్తులు ప్రార్థనలు భజనలు క్రిస్టస నిర్వహిస్తున్నట్లు చర్చి నిర్వాహకులు తెలిపారు. బాల యేసుకు సంబంధించి పూర్తి పాత చర్చిలో ఏర్పాటు చేశారు.

మన భవిష్యత్‌కు బాబు షూరిటీ

విశాలాంధ్ర–చెన్నూరు : రాష్ట్ర భవిష్యత్‌కు బాబు షూరిటీ అని బూత్ కన్వీనర్ జడ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ఆదివారం లక్ష్మీనగర్, సరస్వతినగర్‌లలో పుత్తా నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండల కన్వీనర్ కల్లూరు విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీని ఆదరిస్తే ప్రజలకు మంచి భవిష్యత్ ఉంటుందని మన భవిష్యత్‌ను తాకట్టు పెట్టిన ఈ ప్రభుత్వం దిగిపోవాలని ఆయన పేర్కొన్నారు. చంద్రబాబు ప్రవేశపెట్టిన పథకాలను ప్రతి ఇంటింటికి వెళ్లి వివరించారు. మొబైల్ నందు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 76వ బూత్ ఇన్‌చార్జి అతికారి విశ్వం, ఐటీడీపీ క్లస్టర్ ఎంకె కాంత్, రామేటి పప్పురాజు, టీడీపీ కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

తెలుగు యువత నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నియామకం

విశాలాంధ్ర–కడప కార్పొరేషన్ : తెలుగు యువత నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా కోటిపాటి ప్రసాద్ రెడ్డి, ఫజల్‌లను నియమిస్తూ కడప టిడిపి ఇన్చార్జ్ మాధవి రెడ్డి ఉత్తర్వులు జారి చేశారు. ఆదివారం ద్వారకా నగర్ లోని ఆమె కార్యాలయంలో వీరికి నియామక పత్రాలు అందిస్తూ అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో యువత చక్కగా పనిచేసే టిడిపిని అధికారంలోకి తీసుకొచ్చేలా కృషి చేయాలని సూచించారు. తన నియామకానికి కృషిచేసిన మాధవి రెడ్డి, పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాస్ రెడ్డి లకి కోటిపాటి ప్రసాద్ రెడ్డి, ఫజల్ కృతజ్ఞతలు తెలిపారు.

మదనపల్లిలో భానుమతి పునర్ ముద్రణ ప్రారంభం

విశాలాంధ్ర-మదనపల్లి : ప్రజా చైతన్య స్రవంతి ఆధ్వర్యంలో మదనపల్లె జ్ఞానోదయ ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాల సెంట్రల్ హాల్ ఆదివారం డాక్టర్ గొల్లపూడి తిరుపతిరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 1928 వ సంవత్సరంలో లిఖించబడి అప్పటి మదనపల్లె బ్రిటానియా ముద్రణశాలలో 1930లో ముద్రింపబడి ఉన్న 'భానుమతి' నవల యొక్క పునర్ ముద్రణ గ్రంథము హంస వర్ధిని చేతుల మీదుగా ఆవిష్కరింపబడినది.మదనపల్లి కు చెందిన స్వాతంత్ర సమరయోధులు, సంఘసంస్కర్త, అభ్యుదయవాది గాంధేయ వాది, హాకీ ప్లేయర్, దక్షిణ భారత హిందీ ప్రచార సభ ప్రముఖులలో ఒకరు, రచయిత అయిన ఎం. వి. పాపన్న గుప్తా ఆనాటి చిత్తూరు జిల్లా తొలి తరం రచయితలలో ముఖ్యులు. వారు పద్యాలు, వ్యాసాలు, కథలతో పాటు 1928లో భానుమతి నవలను రచించి ఉన్నారు. ప్రఖ్యాత రచయిత, విశ్రాంత ఆకాశవాణి సంచాలకులు, పరిశోధకులు అయిన డాక్టర్ నాగసూరి వేణుగోపాల్ పరిశోధించి ఎంవి పాపన్న గుప్త రచనలను కొన్నింటిని సేకరించి భానుమతి నవలతో పాటు గుంటూరు బొమ్మిడాల శ్రీ కృష్ణమూర్తి ఫౌండేషన్ కారంతో దాదాపు 400 పేజీలుగా గ్రంథ ముద్రణ గావించి ఉన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ నాగసూరి వేణుగోపాల్ పై గ్రంథమును గూర్చి మరియు గ్రంథము చుట్టూ పరివేష్టించి ఉన్న విషయాలను గూర్చి కూలంకషంగా సబికులకు వివరించారు. ముఖ్య అతిథి కామకోటి ప్రసాద్ రావు ఎంవి పాపన్న గుప్తగారి వ్యక్తిత్వాన్ని, మదనపల్లెలో వారు సల్పిన కార్యక్రమాలను గూర్చి వివరించారు. ప్రత్యేక అతిథిగా విచ్చేసిన తిరుపతి అడ్వకేట్, ప్రఖ్యాత రచయిత అయిన కే ఎస్ వికోనేటి సుజానంద వెంకట నరసింహులు అనుమతి నవల యొక్క చారిత్రక దృష్టి కోణాన్ని విష్కరిస్తూ ప్రసంగరించారు. బీటీ కళాశాల విశ్రాంత వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కనక సభాపాల్గొన్నారు.

మీట్స్ విద్యార్థులకు వెండి పథకాలు

విశాలాంధ్ర -మదనపల్లె: మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్‌లో బి.టెక్ మెకానికల్ ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్న ఎం.సాయినాథ్ నాయక్ 10వ ప్రపంచ స్ట్రెంత్‌లిఫ్టింగ్ ఇంక్లైన్ బెంచ్ ప్రెస్ ఛాంపియన్‌షిప్ 2023లో ప్రతిభ కనపరిచి రెండు వెండి పథకంలు లభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. హైదరాబాద్‌లోని లాల్బహదూర్ శాస్త్రి స్టేడియంలో జరిగే పోటీలలో ఈ విద్యార్థి పాల్గొని ప్రతిభ కనపరిచినట్లు రెండవ స్థానంలో నిలిచినట్లు ఆయన అన్నారు. ప్రతిభ కనపరిచిన విద్యార్థిని కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ దామోదరన్, అధ్యాపకులు, విద్యార్థులు అభినందనలు తెలియజేసారు.

ఉచిత నేత్ర చికిత్స శిబిరం

విశాలాంధ్ర-మదనపల్లి: పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జిల్లా అందత్వ నివారణ సంస్థ ఉచిత నేత్ర చికిత్స శిబిరం శంకర్ నేత్రాలయ హాస్పిటల్, మిషన్ ఫర్ విజన్ ట్రస్ట్ చెన్నై వారి ఆహ్వానం మేరకు నిర్వహిస్తున్న ఉచిత కంటి చికిత్స శిబిరంలోమాజీ శాసనసభ్యులు టీడీపీ నేత షాజహాన్ భాషా అక్కడికి చికిత్సకు వచ్చిన వారందరిని మాట్లాడుతూ వారికి ఏ విధంగా శంకర్ నేత్రాలయ వాళ్ల సహకారాలు అందిస్తున్నారు.ఈ కంటి చికిత్స వల్ల ఎంతోమందికి మేలు జరుగుతుందని తెలిపారు.

వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి చేశాం-ఆదరించండి

టీడీపీ అధినేత చంద్రబాబు బూటకపు హామీలను నమ్మకండి

ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్న సీఎం జగన్

బహిరంగ సభలో రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు

విశాలాంధ్ర-పీలేరు: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో సీఎం జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని 99.99% హామీలు నెరవేర్చడం జరిగిందని గతంలో ఎన్ని లేనివిధంగా అభివృద్ధిని చేశామని ప్రజలు ఆదరించాలని అలాగే చంద్రబాబు నాయుడు, బాబు గ్యారంటీ భవిష్యత్తుకు షూరిటీ అనే అమలు కాని మేనిఫెస్టోతో అధికారంలోకి రావాలని కలలు కంటున్నాడని, అలాంటి చంద్రబాబు బూటక హామీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. గతంలో చంద్రబాబు నాయుడు డ్వాక్రా, రైతు రుణమాఫీలు చేస్తామని అధికారంలోకి వచ్చిన వెంటనే ఏ మాఫీ లేకుండా జన్మభూమి కమిటీల పేరుతో కాలయాపన చేస్తూ ఐదేళ్లపాటు అందినత దోచుకున్నారని తెలిపారు. టిడిపి ప్రభుత్వ హయాంలో ఎటువంటి అభివృద్ధి నోచుకోకపోవడంతో రాష్ట్ర ప్రజలు వైసీపీకి పట్టం కట్టారని గత ఐదేళ్ల లోనే వైసీపీ ప్రభుత్వం నవరత్నాలలో భాగంగా అర్హులైన వారికి ఇంటింటికి సంక్షేమ పథకాలు అందజేసిన ప్రభుత్వం వైసీపీ దేనని అన్నారు. రానున్న ఎన్నికలలో ఎంపీగా తనకు, పీలేరు ఎమ్మెల్యేగా చింతల రామచంద్రారెడ్డిని మరో సారి ఆదరించాలని ప్రజలను ఆయన కోరారు. అనంతరం మదనపల్లె రోడ్డు లోని ఏపీఐఐసీ లే అవుట్ లలో మూడో విడత, నాలుగో విడత కలిపి 3,300 మంది లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో వైఎస్‌ఆర్సిపి ముఖ్య నాయకులు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, సర్పంచులు, వార్డు సభ్యులు వైయస్సార్సీపి ముఖ్య నేతలు అధికారులు పాల్గొన్నారు.

పేదలందరికీ ఇళ్ల పట్టాలిచ్చిన ఘనత ప్రస్తుత ప్రభుత్వానిదే:ఎంపీ మిథున్ రెడ్డి

అర్హులైన పేదలందరికీ ఇళ్ల పట్టాలు..జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్

గతంలో ఎన్నడూ లేనలేని విధంగా అభివృద్ధి.. ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

విశాలాంధ్ర-పీలేరు: తన పాదయాత్రలో ఇచ్చిన హామీ ప్రకారం పేదలందరికీ ఇళ్ల పట్టాలిచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారిదేనని ఎంపీ మిథున్ రెడ్డి అన్నారు.ఆదివారం పీలేరు మండలంలో అర్హులైన పేదలందరికీ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 3300 ఇళ్ల పట్టాలను ఎంపీ మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎంపీ మిథున్ రెడ్డి మాట్లాడుతూ దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన తర్వాత ఏ ప్రభుత్వము ఇళ్ల పట్టాల పంపిణీ చేపట్టలేదని, జగనన్న వచ్చిన తర్వాతనే పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. జగనన్న హౌసింగ్ కాలనీలలో అన్ని మౌలిక సదుపాయాలతో పాటు విద్యా వైద్య సేవలు అందించబడతాయన్నారు. ఇళ్ల పట్టాలు అందిన వారు తమ ఆస్తిని అమ్ముకోకుండా తమ భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ.. అర్హులైన పేదలందరికీ ఇళ్ల పట్టాలు ఇచ్చామని, పేదలందరూ ఇల్లు కట్టుకొని సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.గతంలో ఎన్నడూ లేని విధంగా పీలేరు నియోజకవర్గం అభివృద్ధి చెందిందని, దీనంతటికీ కారణం గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీసుకున్న అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీలేరు తాహసిల్దార్ ధనుంజయ్, వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

వైసిపి తోనే ముస్లింలకు పెద్దపీట

విశాలాంధ్ర-పీలేరు: ముస్లింలకు పెద్దపీట వైసిపి తోనే సాధ్యమని పంచాయతీరాజ్ అధ్యక్షులు, జిల్లా అభివృద్ధి మండలి సలహా సభ్యులు హబీబ్ భాషా పేర్కొన్నారు. ఆదివారం మదనపల్లి రోడ్డు లోని ఏపీపిఐఐసి లేఅవుట్లలో జరిగిన భారీ బహిరంగ సభలో ముఖ్య అతిథులుగా ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి, పీలేరు శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి లు పాల్గొన్నారు ఈ సందర్భంగా పీలేరు పట్టణంలోనియల్లమంద, సైనిక్ నగర్ లో ఉన్న మసీదుల ముత్తవల్లీలు,ముస్లింలు తమ దృష్టికి తెచ్చారని తక్షణమే ఎంపీకి తెలియజేయడమైనదని హబీబ్ పేర్కొన్నారు. దీంతో స్పందించిన మిథున్ రెడ్డి తక్షణమే ఆయా మసీదులకు నిధులను మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు.ఎలమంద క్రాస్ వద్ద ఉన్న ఏ-ఇలా హి మసీద్ కు 1,48,700 అలాగే సైనిక్ నగర్ లో ఉన్న గుల్షన్ మత్ మసీదుకు బోరు మరమ్మత్తు కొరకు 62,850 ఆయా మసీదులకు నిధులను మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు.దీంతో ముస్లిం సోదరులు సంయుక్తంగా కలిసి బహిరంగ సభ వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసి మిథున్ రెడ్డిని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిని ఆశీర్వచనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం, ముతవల్లులు, వైసిపి నేతలు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమ ధర్మానికి బాటలు వేసిన వేగుచుక్క పెరియార్

విశాలాంధ్ర-మదనపల్లి : భారతీయ అంబేద్కర్ సేన మరియు విసికె పార్టీ సంయుక్తంగా పెరియార్ గారికి 50వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళి అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ అంబేద్కర్ సేన వ్యవస్థాపకులు మరియు విసికె పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిటిఎం శివప్రసాద్ మాట్లాడుతూ పెరియార్ గారు నవయుగ ప్రవక్తగా,ఆసియా సోక్రటీస్ గా,సామాజిక విప్లవ ఉద్యమ నిర్మాతగా, మూఢనమ్మకాలకు, అజ్ఞానానికి, దుర్మార్గపు ఆచారాలు,అనాగరిక వ్యవహారాలకు అగర్భ శత్రువులుగా నిలిచిన పెరియారును పాశ్చాత్య దేశాలు ఆధునిక సొక్రటీస్ గా గుర్తించాలని అందుకే యునెస్కో ఆయనను దక్షిణాసియా సోక్రటీస్ గా అభివర్ణించారని అంతేకాకుండా బ్రాహ్మణిజం ప్రకటించిన దోపిడీ విలువలపై ఆజన్మాంతం రాజీలేని పోరాటం చేసిన ద్రవిడయోధుడు పెరియారని స్వయం గౌరవ ఉద్యమం ప్రారంభించి ఈ ఉద్యమం విలక్షణమైన సాంస్కృతిక విప్లవమని దీని ద్వారా స్త్రీ స్వేచ్ఛగా బతకాలని స్త్రీలను వేశ్యలుగా మారుస్తున్న దేవదాసి వ్యవస్థ పై రాజీలేని పోరాటం చేశాడని బాల్య వివాహ నిరోధక చట్టాన్ని అమలు చేయాలని కృషి చేశాడని, వితంతు పునర్వివాహాలను జరిపించి వారికి సమాజంలో విలువను తెచ్చాడని వీటి వలన తమిళనాడులోని మహిళలు ఆయనను తంథై(పెద్దాయన, గొప్పవాడు) అనే బిరుదు తో పిలుచుకునే వారిని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. కావున ఇంత గొప్ప సంఘసంస్కర్తగా పేరుందిన పెరియార్ గారిని, ఆయన సిద్ధాంతాలను ఇప్పుడున్న సమాజం చదవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు కృష్ణప్ప, భారతీయ అంబేద్కర్ సేన అన్నమయ్య జిల్లా కన్వీనర్ ముత్యాల మోహన్, రవిశంకర్, పీరు, శశి, రెడ్డి ప్రసాద్, భార్గవ్, రవి, లోకేష్, శ్రీకాంత్, హైదరవల్లి తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో సీఎం జగన్

విశాలాంధ్ర-వేంపల్లె: వైఎస్సార్ జిల్లా మూడు రోజుల పర్యటన సందర్భంగా విచ్చేసిన ముఖ్యమంత్రి జగన్ వేంపల్లె మండలం ఇడుపులపాయ చర్చిలో ఆదివారం ఏర్పాటు చేసిన ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలల్లో సీఎం జగన్‌తో పాటు ఆయన తల్లి వైఎస్ విజయమ్మ, సతీమణి వైఎస్ భారతిరెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, దుగ్గాయపల్లె మల్లికార్జునరెడ్డి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గీతా జయంతి వేడుకలు

విశాలాంధ్ర -రామసముద్రం: స్థానిక బజారు వీధిలో వెలిసిన శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో మూడు రోజుల నుండి గీతా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఆదివారం అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు హెూమం ఏర్పాటు చేసి పవిత్రంగా జయంతి వేడుకలు నిర్వహించారు కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నరసింహులు గీతా జయంతి అధ్యక్షులు శ్రీనివాసులు శెట్టి ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు సుబ్బలక్ష్మమ్మ గబ్బూరి సుదర్శన్ బాబు భాస్కర్ గౌడ్ కనగాని గెవన్న మధు కోల హరినాథ్ బండ్ల ప్రభాకర్ పాల్గొన్నారు.

రాజంపేట ఎంపీ స్వతంత్ర అభ్యర్థిగా తుర్లు ఆనంద్ యాదవ్

-2024 ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు ప్రకటన

విశాలాంధ్ర- మదనపల్లె: రాజంపేట ఎంపీ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు ప్రముఖ న్యాయవాది తుర్లు ఆనంద్ యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో ఎంపీగా పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. అదేవిధంగా పథకాల హామీల వివరాలతో ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవ కుటుంబానికి చెందిన తాను సుమారు 20 ఏళ్లుగా న్యాయవాది వృత్తిలో రాణిస్తూ మదనపల్లె, తంబళ్లపల్లె, పుంగనూరు నియోజకవర్గాల ప్రజలతో సత్సంబంధాలు ఏర్పరచుకున్నట్లు చెప్పారు. దీంతో ప్రజల కోరిక మేరకు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు తెలిపారు. 2024 ఎన్నికల్లో పోటీచేసి ప్రజా ఆశీస్సులతో విజయం సాధిస్తానని పేర్కొన్నారు. తనను ఆదరించి గెలిపిస్తే ఇచ్చిన హామీలను నెరవేరుస్తానని స్పష్టం చేశారు. ముఖ్యంగా రాజకీయ పార్టీలు అవకాశం కల్పించకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసి తన సత్తా ఏంటో నిరూపిస్తానని ఆనంద్ యాదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు మజ్జిగ గోపాల్ యాదవ్, రెడ్డిభాస్కర్, ధన, మహేష్, క్రాంతికుమార్, శ్రీకాంత్ రెడ్డి, సిద్ధార్థ, తదితరులు పాల్గొన్నారు.

2024 ఎన్నికలే టార్గెట్..

ప్రధాన పార్టీలు హోరా హోరీ.!- నియోజకవర్గాలలో సుడిగాలి పర్యటన
పోటా పోటీ కార్యక్రమాల నిర్వహణ- ఉమ్మడి కడప జిల్లాలో వేడెక్కుతున్న రాజకీయం

విశాలాంధ్ర -రాజంపేట: రానున్న సార్వత్రిక 2024 ఎన్నికలే లక్ష్యంగా రాజకీయ నాయకులు పావులు కదుపుతున్నారు. అధికార పార్టీతో పాటు, ప్రతిపక్షాలు దూకుడు పెంచాయి. నియోజకవర్గాలపై క్యాడర్ దృష్టి సారించి పోటాపోటీగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. ఇప్పటికే ప్రాజెక్టుల సందర్శన పేరుతో చంద్రబాబునాయుడు పర్యటించగా, యువగళం పాదయాత్ర పేరుతో నారా లోకేష్ ఉమ్మడి జిల్లాలో పాదయాత్ర నిర్వహించారు. అన్నమయ్య జిల్లా నూతన రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన చమర్తి జగన్మోహన్ రాజు గెలుపే లక్ష్యంగా పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాలలో సుడిగాలి పర్యటన చేస్తున్నారు.బీజేపీ సైతం రాష్ట్ర అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన పురంధేశ్వరి రాజంపేటలో భారీ స్థాయిలో కార్యక్రమాన్ని నిర్వహించి అధికార పార్టీ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఇలా ఎవరికి వారి జిల్లాలో పర్యటిస్తూ.. తమ ఉనికిని చాటుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇటీవల జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సమక్షంలో పార్టీ కండువా వేసుకున్న యల్లటూరి శ్రీనివాసరాజు నియోజవర్గంలో సుడిగాలి పర్యటన చేస్తూ పార్టీ బలోపితానికి కృషి చేస్తున్నారు. వైసిపి ప్రభుత్వ అరాచక పాలనను ప్రజల్లోకి తీసుకువెళ్లి జనసేన పార్టీకి ఒక అవకాశం ఇవ్వాలని ప్రజలకు సూచిస్తున్నారు. ఎన్నికల సమయం దగ్గర పడుతుండటంతో ఇలా ఉమ్మడి కడప జిల్లాల పరిధిలో రాజకీయ వాతావరణం ఒక్క సారిగా వేడెక్కుతోంది.



ఉమ్మడి కడప జిల్లాల్లో అధికార పార్టీతో పాటు ప్రతిపక్ష పార్టీలు దూకుడు పెంచుతున్నాయి. వచ్చే ఎన్నికలే టార్గెట్ గా ముందుకు పోతున్నాయి. అధికార పార్టీని ఢీ కొట్టేందుకు టిడిపి, జనసేన కలిసి సిద్దమవుతున్నాయి. నియోజకవర్గాలపై నేతలు ప్రధాన దృష్టి కేంద్రీకరించి, ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. గ్రామస్థాయి నుండి నియోజకవర్గ స్థాయి వరకు క్యాడర్ పై దృష్టి పెట్టి కార్యక్రమాలు చేస్తున్నాయి. ఇప్పటి నుంచే ప్రయ త్నాలు మొదలు పెట్టారు. ఇప్పటికే ప్రతిపక్ష టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ప్రాజెక్టుల సందర్శన పేరుతో కడప మరియు అన్నమయ్య జిల్లాలో ఉన్నటువంటి ప్రాజెక్టును సందర్శించగా, యువగళం పేరుతో నారాలోకేష్ ఉమ్మడి కడప జిల్లాలో పాదయాత్ర చేపట్టారు. ఇక బీజేజీ రాష్ట్ర అధ్యక్షులురాలు పురంధేశ్వరి రాజంపేటలో బిజెపి నేతలతో కలిసి సమావేశం నిర్వహించి ప్రభుత్వ విధానాలపై మండిపడ్డారు. ఇక అధికార వైసీపీ నేతలు ఎక్కడిక్కడ నియోజకవర్గాల పై దృష్టి సారిస్తున్నారు. అంతే కాదు జనసేన కూడా నిత్యం ప్రజల్లో ఉండేందుకు పవన్ అన్న ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తూ జనసేన గెలుపే లక్ష్యంగా భారీ కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇలా రాజకీయ పార్టీలు ఎవరికి వారు తమ ఉనికిని చాటుకునే ప్రయత్నం చేస్తుండటంతో జిల్లాల్లో రాజకీయ వాతావరణం ఒక్క సారిగా వేడెక్కుతోంది. అధికారా వైసీపీ ఎమ్మెల్యేలు గ్రామాల్లో తిరుగుతూ క్యాడర్ కు నమ్మ కలిగించే ప్రయత్నం చేస్తున్నారు. అధికార పార్టీకి తిరుగు లేదనే విధంగా ప్రయ త్నాలు చేస్తున్నారు. వైసీపీ ప్రభు త్వం చేపట్టిన సంక్షేమ పథకాల పంపిణీలో నేరుగా పాల్గొన్నారు. వీరికి ధీటుగా ప్రతిపక్ష పార్టీలు వ్యూహాలు పన్నుతున్నాయి. పార్టీబలోపేతంతో పాటు వచ్చే ఎన్ని కలను దృష్టిలో పెట్టుకుని ప్రయత్నాలు మొదలు పెట్టారు. గ్రామ స్థాయి నుంచి కార్యక్రమాలు మొదలు పెట్టారు. క్యాడర్ ను కదిలించే ప్రయత్నాలు చేస్తున్నారు.జిల్లాల్లో చంద్రబాబు, లోకేష్ కార్యక్రమాలు విజయవంతం కావడంతో ఆపార్టీశ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. జిల్లాల్లోని నేతలు, కార్యకర్తలను కలుపుకుని నియోజకవర్గాల పరిధిలో బలోపేతం చేయాలని దృష్టి పెట్టారు. టీడీపీ నేతలు ఒకేతాటి పై నడుస్తుండటంతో కార్యకర్తల్లో మనోసైర్యం పెరుగుతోంది.

వచ్చే ఎన్నికలకు పదును పెట్టాలని సూచిస్తున్నారు. అంతే కాదు చేరికలపైన దృష్టి పెడుతున్నారు. బలమైన నేతలను పార్టీలో చేర్చుకునే ప్రయత్నాలు ముమ్మరంగా చేస్తున్నట్లు సమాచారం.ఇదిలా ఉండగా అధికార వైసీపీ నేతలు సైతం ధీమాతో ఉన్నారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ అధికారం త మదేననే ధీమాను వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోంది. వచ్చే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని జిల్లాల్లోని నియోజకవర్గాలంతా కలియ తిరుగుతూ కార్యకర్తలకు అందుబాటులో ఉంటున్నారు. ప్రజా సమస్యల పై తీవ్రంగా స్పందిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో వివిధ కారణాలతో పింఛన్లు ఆగిపోయిన వారందరికీ తిరిగి పెన్షన్ వచ్చేలా అధికార పార్టీ నాయకులు కృషి చేస్తున్నారు. ఓ వైపు సార్వత్రిక ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండగా నియోజకవర్గాలలో అన్ని పార్టీ నాయకులు స్పీడ్ పెంచారు.ఈ నేపథ్యంలో ఉమ్మడి కడప జిల్లాల్లో రాజకీయ పార్టీలు అప్రమత్తం అవుతున్నాయని చెప్పడంలో సందేహం లేదు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తలపడేందుకు వైసీపీ, టిడిపి, జనసేన, బిజెపి పార్టీలు సిద్దంగా ఉన్నామనే సంకేతాలు ఇస్తున్నాయని చెప్పడంలో సందేహం లేదు.

ప్రకృతి వరం- సీతాఫలం

విశాలాంధ్ర-పులివెందుల: సీతాఫలం పండ్లను ప్రకృతివరంగా ప్రజలు భావిస్తారు. ఏ సీజన్‌లో ఆ పండు తినడం ఆరోగ్యానికి ఎంతో శ్రేయస్కరం. ప్రకృతి పరంగా లభించే పనులలో సీతాఫలం ఒకటి, సీజన్ వస్తే చాలు రోడ్డు పక్కన గంపల్లో నిండుగా పెట్టుకుని సీతాఫలాలు అమ్మే మహిళలు, తోపుడు బండి వ్యాపారులు దర్శనమిస్తారు. వాటిని చూడగానే ప్రతి ఒక్కరికి తినాలని కోరిక పుడుతుంది. మరి కొంతమంది అయితే వాటిని చూడగానే వాహనాలు నిలిపి మరి కొనుగోలు చేస్తుండడం మనకు కనిపిస్తుంది. సీతాఫలాలను అమితంగా ఇష్టపడే వాళ్ళు ఎక్కువగా ఉన్నారు ఏళ్ల తరబడి ఈ పండును తింటున్న కొన్ని సందేహాలు మాత్రం లేకపోలేదు. సీతాఫలం తింటే కడుపు ఉబ్బరం వస్తుందని వదంతులు వ్యాపిస్తుంటాయి. కానీ ఇందులో బి కాంప్లెక్స్ తో పాటు విటమిన్ బి6 అధికంగా ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. ఇవి తినడం వల్ల కడుపు ఉబ్బరం తగ్గిస్తుందని వైద్యులు వ్యాఖ్యానిస్తున్నారు. అలాగే గుండె జబ్బులు ఉన్నవాళ్లు కూడా సీతాఫలం తినవచ్చని వైద్యులు సలహా ఇస్తున్నారు. సీతాఫలంలో మాంగనీసుతోపాటు విటమిన్ సి లభిస్తుందని ఇవన్నీ గుండె ఆరోగ్యానికి మేలు చేసే ప్రక్రియ అని వారు చెబుతున్నారు.రక్త ప్రసరణ సాఫీగా సాగేందుకు దివ్య ఔషధములా పనిచేస్తాయని వైద్యులు వెల్లడించారు ఈ పండులో పీచు పదార్థం ఎక్కువగా ఉంటుందని ఇవి జీ అన్న శక్తిని మెరుగుపరిచి మలబద్ధకాన్ని తగ్గిస్తుందని కూడా వైద్యులు తెలిపారు. కానీ ఇవి ఒకప్పుడు అడవులలో లభించేది. ప్రస్తుతము వీటిని ఇతర ప్రాంతాల నుంచి దిగుబడి చేసుకుం టూ వ్యాపారం సాగిస్తున్నారు. పులివెందుల ప్రాంతంలో సీతాఫలం సాగు కనిపించలేదు. వీటిని సాగు చేయాలన్న మక్కువ రైతులకు సాగు చేయించాలన్న ప్రోత్సాహం అధికారులకు లేదు. ఇప్పటికైనా ఉద్యాన శాఖ అధికారులు స్పందించి పులివెందుల ప్రాంతంలో ఇతర పంటల తరహాలో సీతాఫలం సాగు చేపట్టేందు ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆ దిశగా ప్రభుత్వం స్పందించాలని ప్రజానీకం కోరుతోంది.

వైభవంగా విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండలం మాధవరం పోడు హరిజనవాడ గ్రామ పెద్దల అద్వర్యంలో ఆదివారం అర్చకులు బండాత్మకూరు సురేష్ శర్మ పర్యవేక్షణలో వేదపండితులు భక్తి శ్రద్ధలతో వేదమంత్రోఛ్ఛారణల మద్య శ్రీసీతారామ లక్ష్మణ హనుమత్ సమేత స్వాముల వారి విగ్రహ ప్రతిష్ట అంగరంగ వైభవంగా జరిగింది. ఉత్సవ మూర్తులకు పంచామృతాభిషేకాలు, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేశారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పెద్ద ఎత్తున తరలి వచ్చిన భక్తులను అదుపు చేయడం కార్యక్రమ నిర్వాహ కులకు సాధ్యం కాలేదు. భక్త పారవశ్యం ప్రవహించింది. ఈ కార్యక్రమంలో హరిజనవాడ గ్రామస్తులు, ఉపాధ్యాయులు మందపాటి కృష్ణయ్య, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అన్నదాతలకు సన్మానం

విశాలాంధ్ర-సుండుపల్లె : అయ్యప్ప మాల దారులకు ఆదివారం తిమ్మసముద్రం నందు వెలసిన శ్రీ చంద్రమౌలే శ్వర స్వామివారి ఆలయంలో, శ్రీ చంద్రమౌలేశ్వర స్వామి ఆశీస్సులతో అయ్యప్ప స్వాములకు అన్నదానం,ప్రసాద కార్యక్రమంలు 41 రోజులు పూర్తి కావడంతో అన్నదానం, ప్రసాద కార్యక్రమానికి సహకరించిన అన్నదాతలకు ఆదివారం సన్మాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ చేర్మెన్ శంకర్ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వాములు, గోవింద స్వాములు, శివ స్వాములు, అన్న దాతలు,తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణ చర్యలపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప జిల్లాలోని గ్రామీణ సచివాలయంలో పనిచేస్తున్న సచివాలయం సిబ్బందికి శిక్షణలో భాగంగా స్మిత్ రోడ్ లో ఉన్న నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ లోమాస్టర్ ట్రైనర్ గా విచ్చేసిన డిస్టిక్ పంచాయతీ ఆఫీస్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ఖాదర్ భాష మాట్లాడుతూ ఉద్యోగస్తులు విధి విధానాల్లో సక్రమంగా పనిచేయాలి. ప్రతి ఉద్యోగి కర్మ శిక్షణ చర్యలపై అవగాహన ఉండాలని తెలిపారు ఉద్యోగి తన విధుల పట్ల అంకిత భావంతో పని చేయాలి అన్నారు విధులకు తప్పనిసరిగా హాజరు కావాలి ప్రతి ఉద్యోగస్తులు తమ జాబ్ చార్ట్ ప్రకారము కచ్చితంగా పనిచేయాలి. ఉద్యోగంలో ఏవైనా తప్పిదాలు జరిగినట్లయితే ఆ ఉద్యోగి పై సిసిఏ రూల్స్ పరిగినలోనికి వస్తాయి రూల్స్ పైన పూర్తి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నియర్ స్కూల్ ఎడ్యుకేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఇంతియాజ్ అహమద్ పాల్గొన్నారు.

వివేకానందలో జాతీయ వినయోగదారుల దినోత్సవం

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదివారం ఆ కళాశాల ప్రిన్సిపల్ యోగాంజ నేయులు ఆద్వర్యంలో జాతీయ వినయోగదారుల దినోత్స వం ఘనంగా నిర్వ హించారు. వినియోగదారుల హక్కులు, బాధ్యతలు తదితర అంశాల నుంచి వాణిజ్య విభాగం ప్రతినిధి శ్రీనివాసులు వివరించారు. వినియోగదారుడికి సంబంధిం చిన చట్టాలను ఎప్పిటికప్పుడు ప్రాజెక్టర్ ద్వారా హక్కులు, బాధ్యతలు తెలియజేయాలన్నారు. ఏదైనా సమస్య ఎదురైతే చట్టాలపై అవగాహన కలిగి ఉంటే సమర్థవంతంగా ఎదుర్కొంటారన్నా రు. వినియోగదారులకు సంబంధించిన అన్ని విషయాలు విద్యార్థులకు ఆయన విపులంగా వివరిం చారు. కార్యక్రమం లో ఎన్ కిరణ్మయి, సుదాకర్, మాధవరావు, రాజారెడ్డి, అధ్యాపకులు, పాల్గొన్నారు.

సమాజ అవసరం ఈశ్వరరెడ్డి అక్షరం

నాలో నువ్వు పుస్తకావిష్కరణలో వైవీయూ వీసీ ఆచార్య చింతా సుధాకర్

విశాలాంధ్ర- కడప కలెక్టరేట్ : సమాజ అవసరాలపై కలం కదిపి ప్రజల వైపు నిలబడే రచయిత ఆచార్య ఈశ్వరరెడ్డి అని యోగివేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య చింత సుధాకర్ అన్నారు. సూర్య నారాయణ ఛారిటబుల్ ట్రస్ట్ రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటీ, అభ్యుదయ రచయితల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఆచార్య ఎన్.ఈశ్వరరెడ్డి రచించిన 'నాలో నువ్వు (కవిత్వం)', 'సాహిత్యంలో సమాజం (విమర్శ)' పుస్తకాల ఆవిష్కరణ సభ ఆదివారం ఉదయం స్థానిక సి.పి.బ్రౌన్ గ్రంథాలయంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ మాట్లాడుతూ రచయిత ఈశ్వరరెడ్డిలో క్రమశిక్షణ, కష్టపడేతత్వం కనిపిస్తుందన్నారు. 'నాలోనువ్వు' పుస్తకం కొంత చదివానని దాని పరమార్థం తెలిసిందన్నారు. ఇతరుల స్వేచ్ఛకు భంగం కలగకుండా రచనలు చేస్తారన్నారు. భావితరాలకు ఉపయుక్తం ఇవాళ విడుదల చేసిన పుస్తకాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. సభాధ్యక్షులు వెంకటేశ్వర విశ్వ విద్యాలయ ప్రాశ్చ్య పరిశోధన సంస్థ సంచాలకులు ఆచార్య పి.సి. వెంకటేశ్వర్లు అధ్యక్షోపన్యాసం చేస్తూ ఆచార్య ఈశ్వరరెడ్డి లోతైన అధ్యయనం చేయగల గొప్ప రచయిత అన్నారు. కేవలం అధ్యాపకులుగా మాత్రమే సమాజాన్ని చదివిన వ్యక్తి అన్నా రు. సమాజ శ్రేయస్సు కోసం ఈయన రచనలు సాగిస్తున్నారన్నారు. అలానే కవిత్వాన్ని కొంత పుంతలు తొక్కిస్తూన్నారన్నారు. ఆత్మీయ అతిథి ఇంటాక్ కడప చాప్టర్ లయన్ చిన్నపరెడ్డి మాట్లాడుతూ రచయితను అభినందిస్తూ పదివేల విలువ చేసే పుస్తకాలు తాను కొనుగోలు చేసి పంపిణీ చేస్తామన్నారు. గ్రంథాలయాలకు పుస్తకాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. పత్యేక అతిథులు సూర్య ఛారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు ఎన్.ఆర్.ఐ. డా. గోర్ల సూర్యనారా యణ మాట్లాడుతూ 'నాలోనువ్వు' పుస్తక రచనలో నిద్రలేపే, ప్రశ్నించే తత్వం కనిపిస్తుందన్నారు. కొత్త విషయాలు నేర్చుకొనేందుకు పుస్తకాలే గొప్ప మార్గాలన్నారు. విద్యార్థులు వ్యక్తిత్వవికాస విలువల గురించి వివరించారు. అభ్యుద య రచయితల సంఘం గౌరవ అధ్యక్షురాలు డా. పి. సంజీవమ్మ మాట్లాడుతూ ఈశ్వర్ కన్నీటి సీమ నుంచి నేటి 'నాలో నువ్వు' పుస్తకాల వరకు ఆయన అక్షరాలు సమజ ప్రయోజనాల దిశగా కదులుతాయన్నారు. అందరిని చదివింప చేస్తాయన్నారు. ఆంధ్రప్రదేశ్ అధికార భాష సంఘం సభ్యులు డా. తవ్వా వెంకటయ్య 'నాలోనీవు' పుస్తక పరిచయం చేస్తూ నూతనమైన పదబంధాలతో కవిత్వాన్ని సృష్టిస్తున్న ఈశ్వరరెడ్డి గతతరానికి భవిష్యత్తుత రానికి వర్తమాన వారధిలా పనిచేస్తున్నారు. సమాజాన్ని అన్ని పార్శ్వాలలో అక్షరీకరించి చరిత్రగా నిక్షిప్తం చేస్తున్నారు. కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార్ గ్రహిత డా. వెంప ల్లె షరీఫ్ సాహిత్యంలో సమాజం పుస్తకాన్ని పరిచయం చేస్తూ ఎలాంటి భావజాలాలకు లోనుకాకుండా సాహిత్యాన్ని సాహిత్యంలా చూసే శాస్త్రీయ దృష్టికల వ్యాసకర్త ఈశ్వరరెడ్డి అన్నారు. స్వతహాగా సృజనకారుడు కావడంవల్ల కవులు, రచయితల రచనలను వాటిలోని సామాజిక అంశాలను వెలికితీసి సులువుగా విశ్వేషించకలిగారు. వ్యాస నిర్మాణం ఎలా ఉంట ఎందో తెలుసుకోవడానికి సాహిత్య పరిశోధక విద్యార్థులకు ఇదొక కరదీపిక అన్నారు. రచయి త ఆచార్య ఈశ్వరరెడ్డి స్పందిస్తూ జనం మనసుల్లో మెదిలేవే నా అక్షరాలన్నారు. ప్రతి వాక్యం చైతన్యం నింపేలా ఉండాలని తపిస్తానని చెప్పారు. పుస్తకాలు చదవడం దినచర్యగా మార్చు కోవాలని విద్యార్థులకు ఉద్బోధించారు. 'నాలో నీవు ' పుస్తకాన్ని బండి ఆనందరెడ్డి, నందనూ రు సుగాత్రి దంపతులు అందుకున్నారు. అరసం కడప జిల్లా ఉపాధ్యక్షులు డా. ఎస్.రాజగోపాల్ రెడ్డి సభా సమన్వయం చేయగా, కడప జిల్లా అభ్యుదయ రచయితల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డా. తుమ్మలూరు సురేష్ బాబు వందన సమర్పన చేశారు. ఈకార్యక్రమం సూర్యఛారిటబుల్ ట్రస్టు అధ్యక్షులు ఎం. ప్రభాకర్ నాయక్, రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటీ ప్రధాన కార్యదర్శి కొండూరు జనార్ధనరాజు కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో బ్రౌన్ భాష పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య తప్పెట రామప్రసారెడ్డి, సాహితీవేత్తలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

వైసీపీ నాయకుల కమీషన్ల కోసమే శంకుస్థాపనలు - పుత్తా

విశాలాంధ్ర -కమలాపురం : సంక్షేమం అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని తెలుగుదేశం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి అన్నారు. మండల పరిధిలోని గంగవరం గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి పాల్గొన్నారు. గ్రామంలోని ప్రతీ గడపకు ఆయన వెళ్లి టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేసే ఆరు పథకాలను వివరించి రానున్న ఎన్నికల్లో టిడిపికి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్. జగన్మోహన్ రెడ్డి తమ పార్టీ నాయకులు, కాంట్రాక్టర్లు కమీషన్ల కోసమే శంకుస్థాపనలు చేస్తున్నారని తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా ఒక్క నిర్మాణం కూడా పూర్తి చేయలేదన్నారు. జిల్లాలో కరువు తాండవిస్తున్నా కనీసం రైతులపై జాలి కూడా లేకుండా కరువు పరిస్థితులపై కనీస చర్యలు కూడా తీసుకోలేని సొంత జిల్లా ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ఘనత దక్కించుకున్నారన్నారు. ముఖ్యమంత్రి జిల్లా పర్యటనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ప్రయాణికుల బాధలు వర్ణనాతీతమన్నారు. దీనికి తోడు పోలీసుల అత్యుత్సాహం మరింత ఆశ్చర్యానికి గురి చేసిందన్నారు. ముఖ్యమంత్రి మేనమామ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి కమలా పురం నియోజకవర్గాన్ని అభివృద్ధికి దూరం చేశారని తెలిపారు. రైల్వే ఓవర్ బ్రిడ్జికి మూడుసార్లు శంకుస్థాపనలు చేస్తున్నారే తప్ప నిర్మాణం చేపట్టలేదని అంతేకాకుండా నియోజకవర్గంలో వైసీపీ నాయకులు, కమీషన్లు ఇచ్చే కాంట్రాక్టర్లు బాగుకోసమే తప్ప ప్రజలకు ఉపయోగపడే పనులు చేయడం లేదని అన్నారు. కడప కార్పొరేషన్ 2వేల కోట్లతో అభివృద్ధి చేశామని చెప్తున్నా ముఖ్యమంత్రి చెబుతున్నారని అభివృద్ధి ఎక్కడా కనిపించలేదని ఎద్దేవా చేశారు. కడప పట్టణంలో కనీసం అండర్ డ్రైనేజీ కూడా నిర్మించ లేదన్నారు. కేవలం సర్కిళ్ళ ఏర్పాటు చేస్తే అభివృద్ధి చేసినట్లు అవుతుందా అని ప్రశ్నించారు అదీకూడా ప్రారంభించిన కొద్ది గంటల్లోనే డివైడర్లకు వేసిన టైల్స్ ఊడిపోతున్నాయంటే ఎంత నాణ్యతతో పనులు చేస్తున్నారో అర్థమవుతోందని ఆయన వివరించారు. మరోపక్క అంగన్వాడీలు నిరవర్ధక సమ్మె చేస్తున్న విషయం మీకు తెలుసా అని ఆయన ప్రశ్నించారు. 13 రోజులు అవుతున్న ప్పటికీ వారి సమస్యను పరిష్కరించకపోవడం చాలా బాధాకర విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి నగర అధ్యక్షుడు దివాకర్ రెడ్డి, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్ భాష, రైతు. నియోజకవర్గం అధ్యక్షుడు చాపాడు ప్రభాకర్ రెడ్డి, మాజీ ఆరోగ్య కేంద్రం జంపాల నరసింహారెడ్డి, కంకర సుబ్బారెడ్డి, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంబటి సురేష్ కుమార్తె వివాహ రిసెప్షన్‌లో పుత్తా

ఏకేఆర్ కల్యాణ మండపంలో ఆదివారం అంబటి సురేష్ ఆహ్వానం మేరకు తెలుగుదేశం రాష్ట్ర ఉపాధ్యక్షుడుపుత్తా నరసింహారెడ్డి నాయకులుఅంబటి సురేష్ కుమార్తె వివాహ రిసెప్షన్కు ఆయన హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చీరలు పంపిణీ

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక సిఎస్ఐ పట్టణ చర్చిలో క్రిస్మస్ పండుగ సందర్భంగా చీరలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. సిఎస్ఐ టౌన్ చర్చి ఫాదర్ రెవరెండ్ భారత్ హెరాల్డ్ ఆధ్వర్యంలో పేద మహిళలకు చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందే చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణ పరిధిలోని శిల్పారామంలో పరిపాలనాధికారి సుధాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. క్రిస్మస్ సంబరాలు కార్యక్రమంలో భాగంగా ఆదివారం అన్నమయ్య జిల్లా మదనపల్లి సూర్య డ్యాన్స్ అకాడమీ వారి చిన్నారులు జానపద తదితర నృత్య ప్రదర్శనలు చేశారు. అదివో అల్లదివో శ్రీహరివాసం, మహాప్రాణదీపం, ముద్దుగారే యశోదా, ఒక పారు ముగ్గురు దేవదాసులు, దండ కడియాల్, ఎక్కుమామ బండెక్కు మాద తదితర పాలను ప్రేక్షకులను రంజింపజేశాయి కార్యక్రమంలో నృత్య శిక్షకుడు సూర్యకుమార్, పాల్గొన్నారు.